RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 204 బుధవారం 19 - 02 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను


జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు

**సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలుస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి**

**పోలీసు వ్యవస్థ దేశం మొత్తం ఒక యూనిట్‌గా పని చేస్తేనే సైబర్ నేరాలు అరికట్టగలం అని వెల్లడి**



సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన షీల్డ్ 2025 సదస్సులో సీఎం మాట్లాడారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్?గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటున్నామన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఒదుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌కు అభినందనలు తెలిపారు. ప్రజలు, ప్రభుత్వం మారాలి : తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని, గత సంవత్సరం సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారని, ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి మన సొమ్ము దొంగిలిస్తున్నారని అన్నారు. మిగతా..2లో

## మహాశివరాత్రికి శైవ క్షేత్రాలకు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**మహాశివరాత్రికి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపనున్న ఆర్టీసీ**

**సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**సీఎంకు వేములవాడ ఎమ్మెల్యే ఆహ్వానం**



ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రంలోని శైవ క్షేత్రాలను సందర్శించేందుకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను నడిపించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని అధికారులకు స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సు సర్వీసుల ఏర్పాట్లపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన అధికారిక నివాసంలో మిగతా..2లో

## స్వరాష్ట్ర సాధనకు తెలంగాణ ఉవ్వెత్తున ఉద్యమించిందన్న హరీశ్ రావు



- 2014 ఫిబ్రవరి 18న బిల్లుకు ఆమోదం లభించిందని గుర్తు చేసుకున్న హరీశ్ రావు
- కేసీఆర్ కృషి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు అన్న హరీశ్ రావు
- కేసీఆర్ నేతృత్వంలోని ప్రజా ఉద్యమం కారణంగా పదకొండేళ్ల క్రితం లోక్ సభలో తెలంగాణ బిల్లు పాసైందని గుర్తు చేసుకున్నారు.

చరిత్ర సృష్టించి 11 ఏళ్లు అయిందని, సరిగ్గా 2014 ఫిబ్రవరి 18వ తేదీన లోక్ సభలో మిగతా..2లో

## రేవంత్‌కు రియల్‌ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదు...

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రారాజుగా ఉండేవాడని
- "రేవంత్ రెడ్డి అత్తగారి ఊరికి వచ్చినా... వారికి ఏమైనా చేశారా అని చూద్దాం అని వచ్చిన"
- 35 సార్లు ఢిల్లీ వెళ్లారని..35 పైసలు కూడా తెలంగాణకు తీసుకురాలేదని దుయ్యబట్టారు.
- రైతుకు కులం మతం ఉండదన్నారు. 70 లక్షల రైతులకు బీఆర్ఎస్ రైతు బంధు వేశారని..
- రేవంత్ ఎకరాకు 17 వేల రూపాయల చొప్పున బాకీ ఉన్నారని..



రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 18: తొందరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ నేతృత్వంలో రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి కొండగల్‌కు వలసపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. "రేవంత్ రెడ్డి అత్తగారి ఊరికి వచ్చినా... వారికి ఏమైనా చేశారా అని చూద్దాం అని వచ్చిన" అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రారాజుగా ఉండేవాడని తెలిపారు. ఎవ్వరూ అప్పు అడిగే పరిస్థితి లేకుండే అని.. ప్రతీ సీజన్‌లో టింగ్ టింగ్‌మని రైతు బంధు పడేదన్నారు. కానీ.. రేవంత్ టింగ్ టింగ్ అనకుండా టకి టకీ పడతాయి అని అన్నారు కానీ ఎవ్వరికీ పడలేదని విమర్శించారు. మిగతా..2లో

## రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజం

**కల్వకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్**

**కాంగ్రెస్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదన్న మాజీ మంత్రి**

**స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని వ్యాఖ్య**

**ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపు**



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరని కేటీఆర్ తెలిపారు. "కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు ఆడుతున్నారు. ఆయన సీఎం అయ్యాక సోనియా గాంధీ మిగతా..2లో

## నెలకు రూ. 99కే రీఛార్జ్ ప్లాన్.. జియో, ఎయిర్‌టెల్‌కు గట్టి సవాల్




భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ టెలికాం రంగంలో ప్రత్యర్థి సంస్థలకు గట్టి పోటీ ఇస్తోంది. ఈ క్రమంలో వినియోగదారుల కోసం తక్కువ ధరలకే కొత్త ప్లాన్‌లను ప్రవేశపెడుతూ ఆకట్టుకుంటోంది. ఇటీవల ప్రవేశపెట్టిన 365 రోజుల రీఛార్జ్ ప్లాన్ రూ. 1198కి అందుబాటులో ఉంది. ఇది వినియోగదారులకు అద్భుతమైన సేవలను అందిస్తోంది. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

## కేసీఆర్ హయాంలో నేరాలు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేది




**ఎమ్మెల్సీ కవిత**

కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు.కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## అడ్డంగా బుక్కైన వంశీ..




అమరావతి, ఫిబ్రవరి 18: వల్లభనేని వంశీ అడ్డంగా బుక్కయ్యారు. తనపై అక్రమ కేసులు పెట్టారంటూ బుకాయిస్తున్న వంశీకి దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు టీడీపీ నేతలు. ఇదిగో సాక్ష్యం అంటూ సంచలన వీడియోను బయటపెట్టారు. అవును, సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేసిన తాలూక వీడియోను టీడీపీ నేతలు విడుదల చేశారు. ఇప్పుడిది మరింత సంచలనంగా మారింది. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన


## భారత్ - పాక్ మ్యాచ్‌లో స్టేడియంలోకి పాముల వదులుతామని బెదిరింపులు

- రంగంలోకి స్నేక్ క్యాచర్స్
- భారత్ - పాక్ మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన!

క్రికెట్‌లో చిరకాల ప్రత్యర్థులు అనగానే అందరికీ టక్కున గుర్తుకొచ్చేది భారత్, పాకిస్థాన్ జట్లే. ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటే చాలు క్రీడాభిమానులు టీవీలు, ఫోన్లకు అతుక్కుపోతారు. మైదానంలో జరుగుతోంది మ్యాచా? లేక భీకర యుద్ధమా? అనే రితీలో విజయం కోసం ఇరు జట్లు పోరాడుతాయి. అయితే ఇలాగే భారత్-పాకిస్థాన్ మధ్య 1999లో టెస్టు సమయంలో ఓ ఆసక్తికర విషయం జరిగింది. అదేంటంటే?

**బెదిరింపులు!**

పాకిస్థాన్ 1999లో భారత పర్యటనకు వచ్చింది. అయితే అప్పటికే ఇరుదేశాల మధ్య సంబంధాలు అంతగా లేవు. భారత్?లో పాక్ పర్యటించకూడదని భారత్?కు చెందిన ఓ ప్రముఖ పార్టీ డిమాండ్ చేసింది. ఒకవేళ ఇలా చేస్తే మ్యాచ్ జరిగే స్టేడియంలోకి విషపూరిత పాములను విడిచిపెడతామంటూ ఆ పార్టీ నాయకులు బెదిరించారు. అప్పుడు బీసీసీఐ ఏం చేసిందంటే?




భారత పర్యటనకు వచ్చిన పాక్ చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్టులో విజయం సాధించింది. దిల్లీలో ఫిరోజ్ షా కోట్లా మైదానంలో రెండో టెస్టు జరగాల్సి ఉంది. అందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేయగా, శివసేన పార్టీ విభేదించింది. భారత్?లో పాకిస్థాన్?తో మ్యాచ్?లు ఆడొద్దంటూ హెచ్చరించింది. ఒకవేళ ఆడితే స్టేడియంలో విష సర్పాలను విడిచిపెడతామంటూ బెదిరించింది. దీంతో బీసీసీఐ సందిగ్ధంలో పడిపోయింది. ఒకవేళ నిజంగానే ఆ పార్టీ నేతలు పాములను స్టేడియంలో వదిలితే ప్రమాదమని గుర్తించింది. ఈ క్రమంలో ముందస్తు మిగతా..2లో

## వాయిదా పడనున్న కేబినెట్ భేటీ !

**కేబినెట్ సమావేశం వాయిదా పడే అవకాశముందని ఓ చర్చ**

- అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది.
- ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులతోపాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు
- న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.
- పార్టీలోని అతిరథుల సమక్షంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగాలని పార్టీ అగ్రనేతలు




అమరావతి, ఫిబ్రవరి 18: చంద్రబాబు సారథ్యంలో సమావేశం కానున్న కేబినెట్ భేటీ వాయిదా పడే అవకాశముందని తెలుస్తోంది. గురువారం అంటే.. ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం 11.00 గంటలకు అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. అయితే అదే రోజు.. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులతోపాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఆ క్రమంలో ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైతం హాజరయ్యే అవకాశముందని సమాచారం. మిగతా..2లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 19 - 02 - 2025

# అడ్డంగా బుక్కైన వంశీ..

మొదటి పేజి తరువాయి

మంత్రి కొల్లు రవీంద్ర.. సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేసి హైదరాబాద్ తీసుకెళ్తున్న సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టారు. ఈ వీడియోలో వంశీ తన అనుచరులతో వచ్చి సత్యవర్ధన్‌ను తీసుకెళ్తున్నట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. కేసు నుంచి బయటపడేందుకు దుర్మార్గపు పనులు చేసి.. ఇప్పుడు తమకేమీ తెలియదన్నట్లు నటిస్తే చట్టం ఊరుకుంటుందా అని మంత్రి అన్నారు. పులివెందుల ఫ్యాక్షనిజాన్ని రాష్ట్రమంతటా వ్యాప్తి చేయాలనుకుంటే ఊరుకునేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. వంశీతో పాటు అందరి చిట్టాలు బయటకు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రశాంతమైన కృష్ణా జిల్లాలో అల్లర్లకు ప్రయత్నిస్తే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు మంత్రి. సత్యవర్ధన్‌ను ఎంత దుర్మార్గంగా కిడ్నాప్ చేశారో సీసీటీవీ ఫుటేజీని చూస్తే అర్థమవుతుందన్నారు. వంశీ, అతని అనుచరుల మధ్య లిఫ్ట్‌లో చేతులు కట్టుకుని, భయపడుతూ నిల్చున్న వీడియోను తాము బయటపెట్టామని మంత్రి రవీంద్ర చెప్పారు. గన్నవరం పార్టీ కార్యాలయం విధ్వంసం వీడియోపై జగన్ ఏం మాట్లాడుతారని మంత్రి ప్రశ్నించారు.

## నెలకు రూ. 99కే రీఛార్జ్ ప్లాన్..

# జియో, ఎయిర్‌టెల్‌కు గట్టి సవాల్

మొదటి పేజి తరువాయి

### 365 రోజుల ప్లాన్

రూ. 1198 రీఛార్జ్ ప్లాన్ 365 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. అంటే నెల చొప్పున చూస్తే కేవలం రూ. 99.83 మాత్రమే ఖర్చు అవుతుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతి నెలకు అన్ని నెట్‌వర్క్‌లకు 300 నిమిషాల కాలింగ్ సౌకర్యాన్ని పొందుతారు. ఇది దేశవ్యాప్తంగా రోమింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. దీంతోపాటు ప్రతి నెలా 3 డేటా కూడా అందించబడుతుంది. అంటే మొత్తం ఏడాది పొడవునా 36%+దీ% డేటాను వినియోగించుకోవచ్చు. ఇది పరిమిత డేటా వినియోగంపై ఆధారపడిన వారికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. దీంతోపాటు ఈ రీఛార్జ్ ప్లాన్‌లో ప్రతి నెలా 30 ఉచిత లను కూడా పొందుతారు. అంటే మొత్తం 360 లను వినియోగదారులు పొందవచ్చు. ఇది గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులకు లేదా సేవలను ఉపయోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి, తక్కువ డేటాను వినియోగించే వారికి ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కాబట్టి ఈ ప్లాన్ అనేక మందికి ఉపయోగకరంగా మారనుంది. ఈ క్రమంలో ప్రైవేట్ సంస్థలతో పోలిస్తే ప్లాన్‌లు తక్కువ ధరకు ఉండటంతో అనేక మంది వీటివైపే మక్కువ చూపిస్తున్నారు. తన వినియోగదారుల కోసం రూ. 411, రూ. 1515 ధరలతో రెండు కొత్త బడ్జెట్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. రూ. 411 ప్లాన్ 90 రోజుల చెల్లుబాటును అందిస్తుంది. దీనిలో అపరిమిత కాలింగ్ సౌకర్యంతోపాటు ప్రతి రోజు 2 జీబీ డేటా లభిస్తుంది. ఇక రూ. 1515 ప్లాన్ 365 రోజుల పాటు అపరిమిత కాలింగ్, రోజుకు హై స్పీడ్ డేటా, రోజుకు 100 లు వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ కొత్త ఆఫర్లు కూడా ప్రైవేట్ టెలికాం సంస్థలకు సవాలుగా మారుతున్నాయి

# స్వరాష్ట్ర సాధనకు తెలంగాణ ఉవ్వెత్తున ఉద్యమించిందన్న హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

తెలంగాణ బిల్లుకు (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు) ఆమోదం లభించిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉవ్వెత్తున ఉద్యమించిందని, 2014లో ఇదే రోజున నవచరిత్రకు పునాది పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కేసీఆర్ కృషి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఫలించింది ఈరోజే (2014 ఫిబ్రవరి 18) అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని ప్రజా ఉద్యమం కారణంగా పదకొండేళ్ల క్రితం లోక్ సభలో తెలంగాణ బిల్లు పాసైందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు బిల్లు పాసైన తర్వాత కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సంబరాలకు సంబంధించిన ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# భారత్ - పాక్ మ్యాచ్‌లో స్టేడియంలోకి పాముల వదులుతామని బెదిరింపులు

మొదటి పేజి తరువాయి

చర్యల్లో భాగంగా స్నేక్ క్యాచర్స్ (పాములు పట్టే వ్యక్తులను) నియమించింది.

రంగంలోకి 20 మంది స్నేక్ క్యాచర్స్ పాములను పట్టడంలో నిపుణులైన 20 మంది స్నేక్ స్నాచర్స్?ను బీసీసీఐ నియమించింది. వారు మ్యాచ్ జరుతున్నన్ని రోజులు స్టేడియం పరిసరాల్లో పాములు ఉన్నాయోమో నిశితం పరిశీలించారు. స్టేడియంలో మ్యాచ్ ఆడుతున్న ప్లేయర్లు, ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్నేక్ క్యాచర్స్ వారి పనిని చేసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వారి విధులను నిర్వర్తించారు. అయితే బెదిరింపులు చేసిన విధంగా ఎవరూ మైదానంలో పాములను విడిచిపెట్టలేదు.కాగా, ఈ టెస్టులో టీమ్ఇండియా ఘనవిజయం సాధించింది. భారత ఆఫ్ స్పిన్నర్ అనిల్ కుంబ్లే రెండో ఇన్నింగ్స్?లో 10 వికెట్లతో రాణించడం వల్ల 212 పరుగుల తేడాతో గెలుపొందింది. దీంతో సిరీస్ 1-1తో సమం అయ్యింది.

# రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజం

మొదటి పేజి తరువాయి

పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది. కానీ, రుణమాఫీ 25 శాతం కూడా రాలేదు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కి, 35 పైసలు కూడా తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల ఇంటి తలుపులు ఎత్తుకెళ్లారు. రేపో మాపో పుస్తెలతాడు సైతం లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. కులగణన పేరుతో బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ తో పాటు సొంతూరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం" అని కేటీఆర్ అన్నారు.

# మహాశివరాత్రికి శైవ క్షేత్రాలకు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

మొదటి పేజి తరువాయి

ఆయా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం కంటే ఈసారి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు వచ్చే అవకాశం ఉంటుందని, ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని అదనపు బస్సులు నడిపేలా ప్రణాళికలు చేసుకోవాలని అధికారులకు సూచించారు. బస్టాండ్?ల వద్ద అధిక రద్దీ ఉన్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆ ప్రాంతాలలో ప్రత్యేక అధికారులను ఏర్పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సీఎంకు వేములవాడ ఎమ్మెల్యే ఆహ్వానం : మరోవైపు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 25, 26, 27వ తేదీన జరగనున్న మహాశివరాత్రి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్?లను ఆహ్వానించారు.

## అది మహాకుంభ్ కాదు... మృత్యుకుంభ్:

# మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు

**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా**

**కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందన్నమమతా బెనర్జీ**

**కానీ సామాన్యులు కుంభమేళాకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన**

**యూపీ సర్కారు వీఐపీలకు మాత్రమే ఏర్పాట్లు చేసిందని ఆగ్రహం**



ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అది మహా కుంభ్ కాదు... మృత్యు కుంభ్ అని అభివర్ణించారు. కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందని, పవిత్ర గంగమ్మ తల్లి అంటే తనకు పూజ్యభావం ఉందని తెలిపారు. కానీ యూపీలో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసిందని, సామాన్యులకు కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని మమతా విమర్శించారు. కుంభమేళాలో సంపన్నులు రూ.1 లక్ష ఖర్చు చేసి టెంట్లు సొంతం చేసుకుంటున్నారని, కానీ పేదవాళ్లు అంత ఖర్చు చేయగలరా? అని ప్రశ్నించారు. తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని తెలిసినప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేశారు? అని యోగి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఓ ప్రణాళిక లేకుండా ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మమతాబెనర్జీ ధ్వజమెత్తారు.


# సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు

మొదటి పేజి తరువాయి

నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారిందని, నేరాల శైలి మారుతోందని, వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని వివరించారు."సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలుస్తోంది. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేశాం. ప్రపంచం చాలా వేగంగా మారుతోంది, నేరాల శైలి కూడా మారుతోంది. పోలీసు వ్యవస్థ దేశం మొత్తం ఒక యూనిట్‌గా పని చేస్తేనే సైబర్ నేరాలు అరికట్టగలం."- రేవంత్ రెడ్డి, సీఎం.

**ఎయిమ్స్‌పై సైబర్ దాడి :** అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ,"సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అన్నారు. ర్యాన్సమ్‌వేర్, డీప్‌ఫేక్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికత 2 వైపులా పదును ఉన్న కత్తిలాంటిదని, సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయని వెల్లడించారు. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగిందని, అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయని గుర్తు చేశారు. సైబర్ నేరాల వల్ల ఏటా రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోందని అన్నారు.

**రూ.350 కోట్లు సీజ్ చేస్తాం :** 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయని, వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదికని, సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని అన్నారు.



తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చిందని, 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తామని, రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించామని ఆమె వివరించారు.

# రేవంత్‌కు రియల్‌ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదు...

12 కాలాల పాటు 73 వేల కోట్లు రైతుల అకౌంట్‌లలో వేసిన ఘనుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రేవంత్ దొంగ మాటలు.. మోసం మాటలు చెప్పి మొండి చెయ్యి చూపారని మండిపడ్డారు. సోనియాగాంధీ జన్మదినం రోజు వరకు రుణమాఫీ అన్నారని.. రెండు జన్మదిన వేడుకలు అయిపోయాయన్నారు. 35 సార్లు ఢిల్లీ వెళ్లారని..35 పైసలు కూడా తెలంగాణకు తీసుకురాలేదని దుయ్యబట్టారు. రైతుల కుటుంబాలవి.. రేపో మాపో పుస్తెల తాడు బ్యాంక్ వాళ్ళు తీసుకుపోతారన్నారు. రైతుకు కులం మతం ఉండదన్నారు. 70 లక్షల రైతులకు బీఆర్ఎస్ రైతు బంధు వేశారని.. 73 వేల కోట్ల రూపాయలు అకౌంట్స్‌లో కేసీఆర్ వేశారని తెలిపారు. ప్రజలు మోసం చేస్తేనే నమ్ముతారని రేవంత్ రెడ్డి అన్నారన్నారు. ముఖ్యమంత్రి ఇన్ని తిట్లు తినంగా తానెప్పుడూ చూడలేదన్నారు.



## సచివాలయ ఉద్యోగాలపై ఏపీ మంత్రి కీలక వ్యాఖ్యలు..

బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 430 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలని గురుకులాలు పెడితే.. రేవంత్‌కు వాటిని నడపడం చాత కావడం లేదన్నారు. అన్ని వర్గాల వారు ఈ దరిద్రపు పాలనలో విసిగి ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇపుడు లోకల్ బాడీ ఎన్నికలు వస్తున్నాయి కనుక రైతు భరోసా అని మోసం చేస్తున్నారన్నారు. రేవంత్ ఎకరాకు 17 వేల రూపాయల చొప్పున బాకీ ఉన్నారని.. కానీ ఈసారి మోసపోతే ఇక బాగు చేసే వారు ఉండరన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇంటికి వస్తే నిలదీయాలని అన్నారు. గతంలో రేవంత్ కుటుంబానికి 500 ఎకరాలు ఉండేవని.. ఇపుడు మరో 1000 ఎకరాలు చేసుకున్నారని విమర్శించారు. రేవంత్‌కు రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదన్నారు. రుణమాఫీకి పైసలు లేవని.. పాల రైతులకు పైసలు లేవని కానీ మాటలు మాత్రం కోటలు దాటుతాయని దుయ్యబట్టారు. ఇక్కడ లంకె బిందెలు లేవని రేవంత్ అంటున్నారని.. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారో అందరికీ తెలుసన్నారు. రేవంత్ పతనం ఆయన అత్తగారి ఊరైన కల్వకుర్తి నుంచి ప్రారంభంకావాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# వాయిదా పడనున్న కేబినెట్ భేటీ !

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో కేబినెట్ సమావేశం వాయిదా పడే అవకాశముందని ఓ చర్చ నడుస్తోంది. అయితే ఈ అంశంపై ఇంకా అధికారిక ప్రకటన ప్రభుత్వం నుంచి వెలువడ లేదు. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5 వ తేదీన ఒకే విడతలో జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో దేశ రాజధాని ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టారు. దీంతో ఆ పార్టీకి 48 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. ఇక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కేవలం 22 స్థానాలకు పరిమితమైంది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం వరుసగా మూడోసారి సైతం ఖాతా తెరువలేదు. వరుసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఈ ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టనుండడం ద్వారా చరమ గీతం పాడినట్లు అయింది.

### జగన్ రెడ్డి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పు

మరోవైపు.. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా పర్వేష్ వర్మను ఎంపిక చేయనున్నారనే ఓ ప్రచారం సైతం వాడి వేడిగా సాగుతోంది. ఎందుకంటే. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థిగా ఆయన గెలుపొందారు. అదీకాక..ఢిల్లీ మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు కూడా కావడం.. ఆయనకు కలిసి వచ్చే అంశమని ఓ ప్రచారం సాగుతోంది. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం ఢిల్లీలో బీజేపీ పాలన పగ్గాలు అందుకోవడంతో.. ఆ పార్టీ శ్రేణుల్లో ఊపు ఉత్సాహం కొత్త పుంతలు తొక్కుతోంది. అలాంటి వేళ పార్టీలోని అతిరథుల సమక్షంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగాలని పార్టీ అగ్రనేతలు భావించారు. అందులోభాగంగా ప్రధాని మోదీ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని బీజేపీలోని అగ్రనాయకత్వం నిర్ణయించింది. దీంతో ఫిబ్రవరి 20వ తేదీన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.




# కేసీఆర్ హయాంలో నేరాలు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేది

మొదటి పేజి తరువాయి

కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. 14 నెలల్లో 30 సార్లు ఢిల్లీ వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి అని కవిత పేర్కొన్నారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క అంశంపై ముఖ్యమంత్రి ఆలోచన చేయకుండా పాలిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. చర్చలకు రావాలని ప్రభుత్వ పెద్దలకు సవాలు చేస్తున్నాను. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశాం. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని కవిత గుర్తు చేశారు.మతకల్లోలం లేని ప్రాంతం లేదు రాష్ట్రంలో. కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నది. గందరగోళం.. కాకిలెక్కలతో రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదు అని కవిత తెలిపారు.

# నేడు విజయవాడ జైల్లో వల్లభనేని వంశీని పరామర్శించిన జగన్

**అనంతరం కూటమి ప్రభుత్వంపై ఫైర్**

**జగన్ మాటలను సొంత పార్టీ వారే నమ్మడం లేదన్న సోమిరెడ్డి**

వైసీపీ అధినేత జగన్ ఇవాళ విజయవాడ జైల్లో ఉన్న వల్లభనేని వంశీని పరామర్శించడం తెలిసిందే. వంశీతో ములాఖత్ అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ నేపథ్యంలో, జగన్ వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. ఒక దుర్మార్గుడ్ని పరామర్శించడానికి జైలుకు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి కులాల గురించి మాట్లాడతాడా? అంటూ మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి మాటలను అతని సొంత పార్టీ వారు కూడా సమర్థించడం లేదని అన్నారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి జైలు వద్దకు వెళ్లి వార్నింగ్ ఇస్తాడా? అని సోమిరెడ్డి ఆగ్రహం వెలిబుచ్చారు. "మనిషి అనే వాడు చేయని దుర్మార్గాలు వంశీ చేస్తే వెళ్లి ఆయన్ని పరామర్శించాడు. జగన్ తల్లి గురించి, చెల్లి పుట్టుక గురించి విమర్శలు చేసిన వర్రా రవీంద్రా రెడ్డి కూడా జైల్లో ఉన్నాడు... వెళ్లి అతన్ని కూడా పరామర్శిస్తాడా? సమాజంలో ఎంతోమంది నాయకుల్ని, ముఖ్యమంత్రులను చూశాం... జగన్ లాంటి దుర్మార్గపు ఆలోచనలు ఉన్న వ్యక్తిని మాత్రం చూడలేదు" అంటూ సోమిరెడ్డి ధ్వజమెత్తారు.




# కాంగ్రెస్ పార్టీ తరపున బిసి ముఖ్యమంత్రి బిజెపి తరపున బీసీ ముఖ్యమంత్రి కాదు కావలసింది

కాంగ్రెస్ పార్టీ తరపున బిసి ముఖ్యమంత్రి బిజెపి తరపున బీసీ ముఖ్యమంత్రి కాదు కావలసింది

దేశవ్యాప్తంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కావాలి విద్యా ఉద్యోగాలలో 50% రిజర్వేషన్లు కల్పించాలి

బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం సీనియర్ నాయకుడు కోడూరి చంద్రయ్య గారు మాట్లాడుతూ



**తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని ఎలా హస్తగతం చేసుకోవాలా అని అటు బిజెపి పార్టీ కుయుక్తులు పన్నుతున్నది ఇటీవల రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య గారిని బిజెపి పార్టీలోకి తీసుకొని అటు వైఎస్ఆర్సిపి తరపున ఉన్న రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయించి ఇటు బిజెపి పార్టీ తరపున అతనికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చినారు ఇది భవిష్యత్తులో జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 2028 ఎన్నికల నాటికి బీసీ ముఖ్యమంత్రిగా ఆర్ కృష్ణయ్య గారిని ప్రకటించి తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని హస్తగతం చేసుకోవాలని బిజెపి కుయుక్తులు పన్నుతున్నాది. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఇప్పుడు రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ తరపున అవుతారు అని పార్లమెంటు సభ్యుడు మల్లు రవి గారు ప్రకటించారు నిన్న 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు ఐదు సంవత్సరాలు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారు అని ప్రకటించడం జరిగింది కానీ రెడ్డిలలో తిరుగుబాటు జరగకుండా వాళ్లను బుదరకించడానికి ఆ విధంగా ప్రకటిస్తూ మార్పు అనేది ఏదాది రెండేళ్లలో జరిగినప్పుడు బీసీల నుండి ఒకరిని ముఖ్యమంత్రి చేయడానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. అంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమాన్ని ఎలా హస్తగతం చేసుకోవాలి అని ఈ కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్లాన్లు వేస్తున్నాయి.కానీ బీసీ ఉద్యమకారులు బిసి సంఘాలు కోరేది ఒకటే బిసి ఉద్యమ సంస్థలైన బీసీ సంఘాల తరఫున పోరాటం చేసి 2028 ఎన్నికల నాటికి బీసీ సంఘాలే ప్రత్యక్షంగా పోటీ చేసి బీసీల ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాయి తప్ప ఈ పార్టీలు ఇచ్చే బీసీ ముఖ్యమంత్రి అనే నినాదానికి హామీకి బీసీ సంఘాలు తల ఒగ్గయని ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం తరపున తెలియజేస్తున్నామని కోడూరి చంద్రయ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లకై పోరాటం చేస్తే ఆ పార్టీ ద్వారా అది సక్సెస్ అవుతే ఆ పార్టీని బీ సీ సంఘాలు బీ సీ సమాజం సమర్ దిస్తుంది ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బిసి రిజర్వేషన్లు అమలు చేయటానికి ఒప్పుకునే పరిస్థితిలో లేదు అది పూర్తిగా అగ్రవర్ణాలకు సేవ చేయటానికి పనిచేస్తున్నది కనీసం ఏడు శాతం జనాభా లేని అగ్రవర్ణాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేస్తున్నది హడావిడిగా మహిళ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆ మహిళా రిజర్వేషన్లు కూడా అగ్రవర్ణాలకు ఉపయోగపడే విధంగా బిల్లు పాస్ చేసినారు బిజెపి పార్టీ కేవలం అది అగ్రవర్ణాల రాజకీయ ఎదుగుదలకు ఉపయోగపడే పార్టీగా నిరూపితమైనది అని చంద్రయ్య గారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నర్సింహులు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ లు కదార్ల నరసయ్య గారు మూల భాస్కర్ గౌడ్ గారు మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు మంచిర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్ గారు ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆడే పురుషోత్తం గారు జన్నారం మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి గారు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు కేటాయించాలి

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందజేత

లక్షకోట్లతో బీసీ బ్యాంకు ఏర్పాటు చెయ్యాలి,

కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చెయ్యాలి.

సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్,

ప్రధాని దృష్టికి తీసుకెళ్తానని హామీ

శంతన్ రామరాజు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.



**మహబుబాబాద్ తెలంగాణ సేన న్యూస్ :** బీసీలకు చట్టసభల్లో ఎంపీ, ఎమ్మెల్యే రిజర్వుడు స్థానాలు కేటాయించాలని శంతన్ రామరాజు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంనాడు మానుకోటను విచ్చేసిన మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈవిషయంపై ప్రధాని దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు.అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ, పదోన్నతుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. జనాభాలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక వెన్నెముకగా బీసీలు ఉన్నారన్నారు. ప్రతియేటా బీసీలకు బడ్జెట్లో నామమాత్రపు నిధులు కేటాయిస్తూ వాటిని పేపర్ల వరకే పరిమితం చేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలతో పాటు లక్షకోట్లతో బీసీ బ్యాంకును ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. వందకోట్లున్న బీసీలకు కేంద్రంలో ఒక మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గుచేటని తక్షణమే ఆలోటును పూరించాలని సూచించారు. బీసీలను ఓటుబ్యాంకుగా చూస్తే సహించే రోజులు కావన్నారు. బీసీ యువత, మేధావులు చైతన్యవంతులై తమకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి చాటుతున్నారని హర్షం వ్యక్తంచేశారు. బీసీలంతా కలిసి తమ హక్కుల సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈకార్యక్రమంలో బీసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, కోలా సత్యం, అల్వాల లాలయ్య, వీరమల్ల ప్రేమ్ కుమార్, చుక్కల నరేష్, మల్లం యశ్వంత్, ఎలగలబోయిన శ్రావణ్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను నిర్లక్ష్యం చేసింది గత పాలకులే

కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు రేఖ బోయలపల్లి



**నల్గొండ జిల్లా తెలంగాణ సేన :** తొమ్మిది సంవత్సరాల బిఆర్ ఎస్ పాలన హయాంలో గురుకుల పాఠశాల పరిస్థితి దిగజార్చి ఏ ఒక్క గురుకుల పాఠశాలకు కూడ స్వంత భవనం నిర్మించలేని కేటీఆర్ నేడు గురుకుల పాఠశాలల మీద సానుభూతి చూపిస్తున్నాడని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రేఖ బోయిలపల్లి తెలిపారు.ఈ సందర్భంగా రేఖా మంగళవారం మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థకు గురైన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.2021 సెప్టెంబర్ 5 నా నల్లగొండ జిల్లా దామరచర్ల గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని వంద మంది పైగా విద్యార్థినిలు ఆసుపత్రి పాలయ్యారని,కొమురం భీం జిల్లా కాగజ్నగర్ మండలం బలగాల గ్రామ దగ్గరలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు ఖాళీ చేసి వెళ్లిపోయారన్నారు.2019 జులై 8 న హైదరాబాదులోని విజయ్ నగర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు అస్వస్థకు గురై నీలోఫర్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారని తెలిపారు.2018 ఫిబ్రవరి 16 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎస్సీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థుల అస్వస్థకి గురై హాస్పిటల్ లో చికిత్స పొందిన విషయాన్ని గుర్తు చేశారు.2015 నవంబర్ 21 న ఖమ్మం జిల్లా అనంత నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి అస్వస్థకి గురై నేలకొండపల్లిలోని హాస్పటల్లో చికిత్స పొందారని అలాగే 2022 జూన్ 27 సిద్దిపేటలో గురుకుల మైనారిటీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి సుమారు వందమంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారన్నారు.విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఇలా చెప్పుకుంటూ పోతే బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని గురుకుల పాఠశాలలో నాడు చేసిన నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బతిన్నాయన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గురుకుల పాఠశాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.డైట్ ఛార్జీలు కాస్మోటిక్స్ ఛార్జీలు పెంచింది.అన్ని జిల్లాల్లో గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించుటకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవనాలకు టెండర్లు పిలిచి ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పనులు శరవేగంగా జరుపుతున్నామన్నారు.గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే ఫుడ్ విషయంలో నాణ్యతను పాటిస్తూ నెలకు 2 సార్లు మటన్ నెలకు 2 సార్లు చికెన్ తో పాటు ఎక్కడ రాజి పడకుండా మంచి ఆహారాన్ని అందిస్తూ నెలకు ఒకసారి గురుకుల పాఠశాలను సందర్శించాలని స్థానిక శాసనసభ్యులను మరియు జిల్లా కలెక్టర్లను, డిప్యూటీ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాడు.ఇప్పటికైనా కేటీఆర్ కళ్ళు తెరిచి తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో జరిగే మార్పులను వాస్తవాలను చూడాలని ఆమె తెలిపారు.


# ప్రైవేటు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ,ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి తెలియజేస్తా

ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ



**ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ సేన బ్యూరో :** నిరుద్యోగుల సమస్యకు గుండె చప్పుడు అయినందుకు ప్రసన్న హరికృష్ణ కు ఓటు వేయాలి పోటీలో ఉన్న 90 మంది ఎప్పుడైనా లైబ్రరీలలో ఉద్యోగ వేటలో ఉన్న నిరుద్యోగులతో మాట్లాడారా ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలను జీవో 317 కుదిపేసింది సిపిఎస్ గురించి నూతన పెన్షన్ స్కీం గురించి గొంతితుత్తాప్రైవేటు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ,ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి తెలియజేస్తా ప్రతి పేద గ్రామాల విద్యార్థులకు ఎక్కువమంది ఉపాధ్యాయులతో విద్య అందేలా చూస్తా.విద్య యాప్ ను తయారు చేయించి ఉచితంగా పేద ప్రజలకు గ్రామాలకు కొండలు దాటించి విద్య లో ఇంకా ముందంజ లో ఉండేలా చూస్తా ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి , అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు.బి. ఎస్. పి. పార్లమెంట్ ఇన్చార్జి మెస్రం జంగుబాపు మాట్లాడుతూ మన మండలాల్లో కేవలం 500-1000 మంది పట్టభద్రులు మాత్రమే ఉన్నారు అంటే విద్యలో చాలా వెనుకబాటుతనం లో ఉంది మన ప్రాంతం.. రాజకీయ బలం ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని అంబేద్కర్ అన్న మాటలు నిజం చేయాలి... గ్రాడ్యుయేట్లు ఓట్లు అమ్ముకుంటే నిరక్షరాస్యులు అమ్ముకోరా మార్పు రావాలంటే విద్యుత్ వెనుకబాటు తనం పోవాలంటే డాక్టర్ ప్రసన్న హరికృష్ణ కి మద్దతుగా నిలిచి అయినను ఓటు వేసి గెలిపిద్దాం అని అన్నారు.. సీనియర్ పాత్రికేయులు నరాల రమణయ్య మాట్లాడుతూ.. ఎన్నికలు డబ్బుతో కూడుకున్నవి కానీ ఎమ్మెల్సీ ఎన్నిక పట్టభద్రులతో కూడుకున్నది కాబట్టి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ కు ఓటు వేసి గెలిపిద్దాం అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా నిలిచి ఆర్థిక సాయం అందించి మున్న సిద్దిపేటలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందితే సంఘటన జరిగిన వెంటనే ఎవరు స్పందించకుండా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ గారు బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఇలాంటి గొప్ప వ్యక్తికి మనమందరం మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు... ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ– ఈ జిల్లాలో పుట్టకపోయినా ఈ జిల్లాతో నాకు అనుబంధం ఉంది. కానీ పోటీలో ఉన్న ఇతర వ్యక్తులు ఇక్కడి ప్రాంతం భాష జీవన అవసరాలు తెలిసిన వ్యక్తులు కారు ఇద్దరూ ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు బడా కార్పొరేటర్లు వందలు వేల కోట్ల సంపాదించుకున్న వారు వారి వ్యక్తిగత నీ పద్యం గురించి మీకు తెలియడానికి చెప్పవలసి వస్తుందని, ప్రసన్న హరికృష్ణకు ఎందుకు ఓటు వేయాలి అంటే నిరుద్యోగ సమస్యకు ఒక గుండె చప్పుడైనందుకు ఓటు వేయాలి, జాబ్ క్యాలెండర్ వచ్చినందుకు ఓటు వేయాలి, గత రెండు దశాబ్దాల నుండి కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు చేరువైనందుకు, ఇక్కడి పరిస్థితులు తెలిసిన వ్యక్తి అయినందుకు ఓటు వేయాలి, పోటీలో ఉన్న 90 మంది ఎప్పుడైనా లైబ్రరీలలో ఉద్యోగ వేటలో ఉన్న నిరుద్యోగులతో మాట్లాడారా? వారి సమస్యలను విన్నారా అలాంటి వ్యక్తులు మరి ఇలా పోటీలో ఎందుకు ఉన్నారు? అని మీరు పట్టభద్రులకు తెలియజేయాలి... ఇక ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య జీవో 317 ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలను కుదిపేసిన జీవో అలాగే సిపిఎస్ మరియు నూతన పెన్షన్ స్కీం ఇలా ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నాయి గెలిచిన వెంటనే శాసనమండలిలో మాట్లాడతా! ఇక ప్రతి ప్రైవేటు ఉద్యోగి కి ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించాలి ఎందుకంటే ప్రైవేటు ఉద్యోగికి అని అనారోగ్యం వచ్చి లక్షలలో ఖర్చులు అయితే భరించగలడా! హాస్పిటల్ పాలైతే కుటుంబం ఇలా నడవాలి వైద్యం ఎలా అందాలి. ఇదే బాధగా ఉన్న ప్రైవేటు ఉద్యోగి ఒకవేళ స్కూల్ టీచర్ అయితే విద్యార్థులకు పాఠాలు చెప్పగలరా? మీ సమస్యలపై నేను గెలిచిన వెంటనే ఎక్కడ ఈ ప్రలోభానికి లొంగక ప్రైవేటు ఉద్యోగుల సమస్యల గొంతుక నై ప్రభుత్వాలకు తెలియజేస్తా! ఇక విద్యా విధానం విద్య మాత్రమే మనిషి ఒక గొప్ప పరిపూర్ణ వ్యక్తిగా మారెందుకు గొప్ప ఆయుధం సమాజాన్ని మార్చేది కూడా విద్యనే... అలాంటి ప్రభుత్వ విద్యను ప్రభుత్వం ఇంకా పల్లెలకు సరిగా అందించకపోవడం బాధాకరం... నేను గెలిచిన వెంటనే ఎక్కువ మంది టీచర్లకు తో విద్య పేద విద్యార్థులకు చేరేలా మీరు నన్ను శాసన మండలికి పంపిన వెంటనే చూస్తాను! అలాగే ఎంతో ఖర్చులతో కూడుకున్న విద్య యాప్ను నా సొంతంగా తయారు చేయించి ప్రతి పేద విద్యార్థులకు పల్లె పల్లెకు తీసుకువెళ్లి 6 సంవత్సరాల లో దేశం మొత్తం విద్య యాప్ను వ్యాప్తి చేయించి పేద విద్యార్థులకు అందిస్తాను... మీ సమస్యలను తెలిసిన వ్యక్తిని కాబట్టి నిరుద్యోగుల, మహిళ సోదరీమణుల సమస్యలకు అండగా నిలబడి వ్యక్తిని మీరు నన్ను గెలిపించిన వెంటనే శాసనమండలి అడుగు పెట్టిన వెంటనే మహిళా సోదరిమణుల సమస్యలకు అండగా నిలిచి వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్న అన్నారు... ఈ కార్యక్రమంలో పలు మండలాల పట్టభద్రులు, పలు రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోయిగూడలో ఘనంగా శ్రీనివాస కళ్యాణం



**సనత్ నగర్, తెలంగాణ సేన న్యూస్ :** బన్సీలాల్ పేట్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎల్ వెంకటేశన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ త్రిశక్తి లక్ష్మీ ఉప్పలమ్మ దేవాలయం వద్ద శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు.ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజు, ఉమా దంపతుల 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన వారిని సన్మానించి, అభినందనలు తెలిపారు. శ్రీ త్రిశక్తి లక్ష్మీ ఉప్పలమ్మ దేవాలయం నిర్మించిన వెంకటేశం రాజు, ఉమా దంపతులు ప్రతి ఏటా ఆలయం వద్ద అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు జి పవన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేష్, టిఆర్ఎస్ నాయకులు లంక రాజు, వెంకటరమణ, శ్రీకాంత్ రెడ్డి, గజ్జెల శీను, శివకుమార్, వెంకట్, కుమార్ యాదవ్, సాయి కృష్ణ, బి.మహేష్, ప్రేమ్ కుమార్, వినయ్, మహేందర్, జనార్ధన్, అమృత, దుర్గా, లక్ష్మీ, శ్రీనివాస్, దయానంద్, మహా శక్తి యూత్ అసోసియేషన్, ఐడిహెచ్ కాలనీ నాయకులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్ రక్షణ శాఖ స్థలాల్లో పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇస్తే ఎంతో లబ్ధి చేకూరుతుంది: ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 18 :** కంటోన్మెంట్ లోని రక్షణ శాఖ కు చెందిన స్థలాల్లో పేద ప్రజలకు పట్టాలను అందజేసి, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లను నిర్మించి ఇస్తే స్థానిక ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.కంటోన్మెంట్ లోని డిఫెన్స్ , ఏవియే షన్ స్థలాల ను రక్షణ శాఖ అధికారులతో మాట్లాడి... ఆ భూములకు బదులుగా...మరో ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వ స్థలాలను అందజేసి ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇస్తే ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే సీఎంకు వివరించారు. ఎమ్మెల్యే వినతి పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఈ దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# మున్సిపల్ కార్మికులతో సమావేశం



**మంచిర్యాల, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు దేవి సత్యం మంచిర్యాల కార్పొరేషన్ అయినటువంటి నస్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులతో సమావేశమై కార్మికుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా నస్పూర్ మున్సిపల్ అధ్యక్షులు కొయ్యల వెంకటి, కార్మికుల లో రజిత, జ్యోతి, మాట్లాడుతూ ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ లు వారి వేతనం నుండి కట్ చేసిన డబ్బులు వారి అకౌంట్లో జమ కావడం లేదని అలాగే వేతనాలు సరైన సమయంలో రావడం లేదని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక గౌరవ సంఘం అధ్యక్షులు దేవి సత్యంతో వారి సమస్యలను చెప్పుకోవడం జరిగింది వారి సమస్యలు విన్న వెంటనే గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ జరిగిన తప్పులను స్థానిక గౌరవ ఎమ్మెల్యే గారైన కొక్కిరాల ప్రేమ రావుకి మరియు కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. అలాగే గౌరవ అధ్యక్షులు దేవి సత్యం గారితో అధ్యక్షులు కొయ్యల వెంకటి, ప్రధాన కార్యదర్శి కొండ్ర లింగయ్య, మరియు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నుండి కోకిల శ్రీనివాస్, మాదుగుల నవీన్ పాల్గొనడం జరిగింది.

# ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన మంత్రి "కొండా సురేఖ"





**హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ :** అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి కొండా సురేఖ కి విన్నవించారు. వారి సాధకబాధకాలను మంత్రి కొండా సురేఖ సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని మంత్రి కొండా సురేఖ వారికి భరోసానిచ్చారు.

# ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌ను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి

గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశరాం నాయక్



**తెలంగాణ సేన న్యూస్ :** ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ కరపత్రాలు ఆవిష్కరించిన అధికారులు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు విద్యార్థి లు బాగా చదువుకోవాలని బాగా చదివి విద్యార్థిలు ఉన్నత శిఖరాలను అధిరోహించిలను మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జి సి డి వో విజయలక్ష్మి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త జిల్లా నాయకులు రాకేష్ సురేష్ చందు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు వాసన కాలువ రోడ్‌లో వెళుతున్నా వాహన దారులు



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ఆకులవారి ఘనపురం నుండి ఏటూరునాగారం సెంటర్ కు వెళ్లాలంటే ఆ మురుగు కాలువ రోడ్ దాటి వెళ్ళాసిందే ఆ మురుగు కాలువ రోడ్డు ను పట్టించుకునే నాథుడే లేదు. మురుగు కాలువ రోడ్ పై ఉన్న కంకర మట్టి జారి ఆ మురుగు నీటినిలో పడిపోవడంతో ప్రమాదకరంగా మారింది దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కాగా ఆ చుట్టు ప్రక్కల ఇండ్ల లో నుండి మురుగు నీరు ఆ రోడ్ గుండా ప్రవహిస్తుంది. దింతో అటు ఇటు వెళ్లే వాహన దారులకు ఆ కాల్వ నుండి దుర్వాసన వస్తుందని వారు పేర్కొన్నారు. వాహనా దారులకు చీకట్లో కనిపించని గుంతల కారణంగా చాలా వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆ రోడపై మర్మత్తులు చెయ్యాలని వాహన దారులు కోరుతున్నారు.

# గణేష్ పల్లిలో కూలిన బస్ స్టాండ్

ప్రయాణికులకు తప్పని తిప్పలు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాల క్రితం సేవా భావంతో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్మించిన బస్టాండ్ ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బస్టాండ్ కూల్చినట్టు స్థానికులు చెబుతున్నారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ప్రతినిత్యం గణేష్ పల్లి వద్ద బస్టాండ్ లో ఎంతోమంది ప్రయాణికులు బస్ కోసం వేచి చూస్తారని ఎండాకాలంలో ఎండలు విపరీతంగా ఉన్న ఈ సమయంలో బస్టాండ్ కూల్చడం బాధాకరంగా ఉందని, ఈ సంఘటనకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని మళ్లీ ప్రభుత్వం నూతనంగా బస్టాండ్ నిర్మించాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ కన్సుమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడి ఎన్నిక



**హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ కన్సుమర్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా కుసుమ రమేష్ ఎన్నికైనట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అంబా రాథోడ్, ప్రధాన సహాయ కార్యదర్శి రాజేష్ ఖన్నా తెలియజేశారు. ఈ మేరకు సోమవారం వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కుసుమ రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులు గా నియమించినందుకు రాష్ట్ర కన్సుమర్ ఫోరం కార్యవర్గానికి కృత్ఞతలు తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న వినియోగ దారులకు ఏవైనా సమస్యలుంటే తెలియజేయాలని వాటిని పై స్థాయి అధికారులకు తెలియజేసి చట్టప్రకారం న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 19 - 02 - 2025

## సీనర్జీ క్రాఫ్ బెస్ట్ అవార్డు అందుకున్న గోలి సంతోష్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ అధినేత ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మంగళవారం హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సీనర్జీ క్రాప్ కంపెనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ టెలివిజన్ యాంకర్ ఉదయభాను చేతుల మీదుగా సీనర్జీ క్రాప్ కంపెనీ వారి బెస్ట్ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ ద్వారా రైతులకు సినర్జీ కంపెనీ వారి ఉత్పత్తులు అందించడం జరుగుతుందని, లాభాపేక్ష లేకుండా రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అందులో భాగంగా సినర్జీ కంపెనీ వారు ఉమ్మడి మెదక్ జిల్లాలో బెస్ట్ సేల్ అవార్డు అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## రంగంపేట గ్రామంలో రైల్వే స్టేషన్



**కామారెడ్డి, తెలంగాణ సేన న్యూస్ :** రామారెడ్డి మండల జడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి గారు జహీరాబాద్ పార్లమెంట్ మెంబర్ పెద్దలు, గౌరవనీయులు సురేష్ శెట్కర్‌కి కలిసి రంగంపేటలో రైల్వే స్టేషన్ నిర్మాణం కొరకు కృషి చేయాలని కోరారు.గతంలో 2019 డిసెంబర్ నెలలో అప్పటి జిఎం గజానన్ మాల్యాకి స్థానిక నాయకుడు అనీఫ్ మహమ్మద్ తోపాటు గీరెడ్డి మహేందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు కలిసి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి మల్కాజ్గిరి ఎంపీగా ఉన్నపుడు వారి లెటర్ తీసుకువచ్చి ఇవ్వడం జరిగింది.రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా పోసానిపేట్, గొల్లపల్లి, ఇస్రాజి వాడి, అడ్లూరు ఎల్లారెడ్డి, మర్కల్, తదితర గ్రామాల నుండి రైతులు వారు పండించినటువంటి పంటలను ఉదయం పట్టణాలకు తీసుకువెళ్లి విక్రయాలు చేసుకొని తిరుగు ప్రయాణం చేసే వీలుంటుంది.అంతేకాకుండా చదువుకునే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.గీరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రంగంపేటలో రైల్వే స్టేషన్ ను నిర్మించాలని తెలిపారు.

## ఘనంగా శాసనసభాపతి మేనల్లుడు సందీప్ రాజ్ ఘనంగా జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** రాష్ట్ర టిపిసి సెక్రెటరీ దాడిగ సందీప్ రాజ్ జన్మదిన పురస్కరించుకొని వరసిగూడలోని వారి నివాసం దగ్గర ఉదయం వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదం సంతోష్ కుమార్ నాంపల్లి ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్ మరియు సందీప్ రాజ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన సభాపతి తదితరులు తెలిపారు ఈ వేడుకల్లో క్రిస్టెన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ ఆదం భరత్ కుమార్ ,,సమరామ్మోరెడ్డి రాష్ట్ర కేకేసి చైర్మన్ కౌశల్ సమీర్,మ త రోహిత్, సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తలు వందలాది మంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలి సిఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ :** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకికొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు.ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశం ఇచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని, అయితే ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల నియమావళి అమలులో ఉందని, నియమావళి అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం సలహాదాకిరు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అప్రజాస్వామికంగా అన్నెపర్తి శేఖర్ ని అరెస్ట్ చేయడం అమానుషం



**చండూరు, ఫిబ్రవరి 18, తెలంగాణ సేన న్యూస్ :** ఆర్థిక లావాదేవీల విషయంలో ఒక వ్యక్తిపై దాడిచేశారనే కారణంతో మాజీ కౌన్సిలర్ దళిత నాయకుడు అన్నెపర్తి శేఖర్ ని అప్రజాస్వామికంగా అర్ధరాత్రి అరెస్ట్ చేయడం అన్యాయమని మాదిగ సామాజిక వర్గ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండలానికి చెందిన మాదిగ ముఖ్య నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ జెడ్ పి టి సి సభ్యులుగా, మున్సిపల్ కౌన్సిలర్ గా సేవలందించిన మాజీ ప్రజాప్రతినిధిని ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసేలా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి, చట్ట వ్యతిరేకంగా పోలీస్ అధికారులు వ్యవహరిస్తూ దళితులను గానీ, ఇతర పౌరులను గానీ అణచివేతకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని, అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నిజంగా తప్పు చేసి ఉంటే విచారణ జరిపి, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలే కానీ, రాజకీయ వ్యక్తిగత కక్షలతో తప్పుడు కేసులు బనాయిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, పార్టీలకతీతంగా దళిత సంఘాల ఐక్య వేదిక ద్వారా నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గ ముఖ్య నాయకులు కురుపాటి సుదర్శన్, ఇరిగి గురునాథం, ఇరిగి రామన్న, నలగంటి రమేష్, అన్నెపర్తి యాదగిరి, తీగల అశోక్, నారపాక అంజి, యేసు, ఇరిగి దుర్గా ప్రసాద్, కురుపాటి శంకర్, ఇరిగి శంకర్, ఎల్వర్తి జగన్, ఇరిగి రామకృష్ణ, తరి సురేష్, ఇరిగి కుమార్, తలారి వెంకటేశ్వర్లు, దుబ్బ గణేష్, బుషిపాక నగేష్, అన్నెపర్తి శ్రీకాంత్ బాధిత కుటుంబ సభ్యులు మాజీ జెడ్ పి టి సి అన్నెపర్తి సంతోష, రామస్వామి, కృష్ణయ్య, అన్నెపర్తి యాదయ్య, మామిడి అంజయ్య, గోసుకొండ దశరథ, తలారి కిరణ్, తలారి శివ, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వేసిన బస్తీలో ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండిపోతారు

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్

**తెలంగాణ సేన న్యూస్ :** సిపిఐ కుత్బుల్లాపూర్ మాజీ మండల కార్యదర్శి గిరి నగర్, జగద్గిరిగుట్ట, గూడెంమెట్,మక్దుం నగర్,లెనిన్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లాంటి అనేక బస్తీలను నిర్మించినటువంటి కామ్రేడ్ సత్తయ్య గారి ఏడవ వర్ధంతిని నేడు గుబురు గుట్టలో ఉన్న వారి స్మారక స్థూపం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ యేసు రత్నం గారు, నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని సత్తయ్య గారు ఆటో యూనియన్ నుంచి మొదలుకొని పొట్లూరు నాగేశ్వరరావు గారి చేత సిపిఐ పార్టీ నాయకత్వం 1970 లో ఆ కామ్రేడ్ సత్తయ్య గారు సిపిఐ పిలుపునిచ్చినటువంటి భూ పోరాటం కార్యక్రమానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కామ్రేడ్ సత్తయ్య గారికి దక్కుతుందని, కామ్రేడ్ సత్తయ్య కామ్రేడ్ నాగయ్యలు కలిసి ఎన్నో బస్తీలు నిర్మించారని వారి నిస్వార్థ పోరాట ఫలితమే నేడు వేలాదిమంది ఇక్కడ నివసించడానికి కారణమైందని కావున ప్రతి ఒక్కరూ వారు చేసిన సేవలను ప్రజలకు తెలియజేసి వారిని ప్రజల్లో చిరస్థాయిగా నిలబెట్టడానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరారు. కామ్రేడ్ నాగయ్య కామ్రేడ్ సత్తయ్యలు అనేక పోరాటాలు చేసి ఎన్నో ఎకరాలు పంచినప్పటికీ వారి సొంతానికి ఎదగలేదని అది సిపిఐ పార్టీ ఇచ్చినటువంటి స్ఫూర్తి అని, ఆస్ఫూర్తితోనే నేటి కార్యకర్తలు పనిచేయాలని డబ్బు, పదవి ఇవేవీ శాశ్వతం కాదని ప్రజలకు చేసే సేవనే శాశ్వతం అని గుర్తుపెట్టుకుని రాజకీయాలు చేయాలని సూచించారు.వారి సహచరులు బాల్నర్సయ్య, నరసయ్య వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ గారు, మండల



సహాయ కార్యదర్శి దుర్గయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు రాములు గారు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గారు నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాకూబ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మల్లేష్, శ్రీ మల్లయ్య, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవ్

### నియంత్రణకు పకడ్బందీ చర్యలు

### ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ

### ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్

**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతూ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. ములుగు ఎస్పి డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో పోలీసు సిబ్బంది తో నిఘా పటిష్టం చేసి ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతు. విస్తృతం గా తనిఖీ లు చేపట్టారు.ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాడం జరుగుతుంది అన్నారు. ములుగు జిల్లా పరిధిలో ఇసుక క్వారీల పై నిఘాఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిభందనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా



ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు, నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలిని తెలిపారు. అక్రమ రవాణా పూర్తి స్థాయి లో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిసి ఏస్ సిఐ రమేష్, ఎన్ఆర్ఎఫ్ సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టురట్టు

**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** నగరం ఫేక్ సర్టిఫికెట్ తయారు చేస్తున్న ముఠాను పట్టుకున్నామని టాస్క్ ఫోర్స్ డీసిపి సుధీంద్రతెలిపారు. సికింద్రాబాద్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఫేక్ సర్టిఫికెట్ ముఠాలో మొత్తం 8మంది ఉన్నారు.అందులో ఇద్దరు యూపీ కి చెందిన వారు ఉన్నారు. మంగళవారం 6గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.సోమవారం సాయంత్రం వజహత్ అలీ ఫేక్ సర్టిఫికెట్ తో దొరికాడు.రాజిఉల్లా ఖాన్, హాబీబ్ ఇద్దరు ఉన్నట్లు వజహత్ అలీ మొదట చెప్పాడు.మిగతా గ్యాంగ్ కూడా ఉందని ఇన్ఫర్మేషన్ వచ్చింది అని పేర్కొన్నారు.పరేడ్ గ్రౌండ్ దగ్గర గ్యాంగ్ సభ్యులు అందరూ వచ్చినట్లు సమాచారం వచ్చిందన్నారు.మిగిలిన వాళ్ళను అదుపులోకి తీసుకున్నాము.వాళ్ళ దగ్గర వివిధ యూనివర్సిటీలు ఉన్న సర్టిఫికెట్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.పోలీసులు నిఘా ఉందని సిటీ వదిలి వెళ్ళడానికి గ్యాంగ్ ప్లాన్ చేసిందని,అందుకే రైల్వే స్టేషన్ దగ్గర వీరు కలిశారన్నారు. వజహత్ అలీ స్వస్థలం నిజామాబాద్హాబీబ్ షై అబ్రాడ్ కన్సల్టెంట్ నడుపుతున్నాడు.గతంలో నాలుగు కేసుల్లో హాబీబ్ నిందితుడని,నాలుగు నకిలీ సర్టిఫికెట్స్ కేసులు నమోదయ్యాయని అన్నారు.ఏజెంట్స్, సబ్ ఏజెంట్స్ ద్వారా ఈ ఫేక్ సర్టిఫికెట్స్ దందా నిర్వహిస్తున్నారు.జాబ్ లేకుండా ఉన్న వారు, మ్యారేజ్ కానీ వారు టార్గెట్ గా ఈ సర్టిఫికెట్స్ దందా చేస్తున్నారు.డిగ్రీ, ఇంజనీరింగ్ ,డిప్లొమా ఫేక్ సర్టిఫికెట్స్ తయారు చేస్తున్న 6గురు గ్యాంగ్ సభ్యులు అరెస్టు చేశాము. ఒక్కో సర్టిఫికెట్ లక్షనర్ర నుండి ఆ పైన వసూలు చేస్తున్నారు.114 సర్టిఫికెట్స్ స్వాధీనం చేసుకున్నామని,ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సునీల్ కపూర్, రాహుల్ తివారి ఈ సర్టిఫికెట్స్ తయారు చేసి




పంపిస్తున్నారు.కొరియర్ ద్వారా సరిఫికెట్స్ డేలివరి చేస్తున్నారు.ఇలాంటి షార్ట్ కట్ పద్దతిలో సర్టిఫికెట్స్ తీసుకోవద్దని పబ్లిక్ కి అప్పీల్ చేస్తున్నామన్నారు.4 లాప్ టాప్స్, ప్రింటర్, రాయల్ ఎంఫైల్డ్, విసిటింగ్ కార్డ్స్ , మొబైల్ ఫోన్స్ సీజ్ చేసామని తెలిపారు.

## ప్రభుత్వాలకు అప్పుల గుదిబండ !

### తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అసలు ఆర్థిక విసులుబాటు దొరకడం లేదు

**తెలంగాణ సేన న్యూస్ :** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అసలు ఆర్థిక వెసులుబాటు దొరకడం లేదు. ఎంతగా మేనేజ్ చేద్దామన్నా.. వచ్చినవన్నీ గతంలో చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కూడా సరిపోవడం లేదు. కొత్తగా అప్పులు పుట్టడం అసాధ్యంగా మారింది. పాత అప్పులు తీర్చడానికి అనేక మార్గాలు వెతకాల్సి వస్తోంది. చివరికి ఈ బాధను రెండు రాష్ట్రాల ప్రభుత్వాల పెద్దలు బహిరంగంగానే పంచుకుంటున్నారు.

**అప్పుల ఊబిలో తెలంగాణ, ఏపీ**

తెలంగాణలో పదేళ్ల పాటు కేసీఆర్ పాలన చేసి ఏడు లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిపోయారని తెలంగాణ ప్రభుత్వం అదే పనిగా ఆరోపణలు చేస్తోంది.అంత అప్పు లేదని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. కానీ ఇద్దరూ చెప్పే లెక్కలకు భిన్నమైన తేడా కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకున్న అప్పుల కంటే.. చెల్లించిన అప్పులు, వడ్డీలేని ఎక్కువ. అంటే ఆ మేరకు వచ్చిన ఆదాయాన్ని వడ్డీల చెల్లింపులకు వాడాల్సి వస్తోంది. కనీసం తాము కష్టపడి పెంచుతున్న సంపాదన, ఆదాయాన్ని కూడా గత ప్రభుత్వాలు చేసిన అప్పుల నిర్వాకాలకు ఖర్చు పెట్టాల్సి రావడం ప్రభుత్వ పెద్దలను ఇబ్బంది పెడుతోంది.

**ఇరవై నాలుగు వేల కోట్లు వడ్డీ – ఏపీకి పెను భారం**

కేసీఆర్ పదేళ్ల కాలంలో చేసిన అప్పులకు ఆస్తుల సృష్టి జరిగింది.కాళేశ్వరంతో పాటు హైదరాబాద్ ఇతర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను భారీగా అభివృద్ధి చేశారు. అయితే ఏపీలో చేసిన అప్పులు పూర్తిగా దుర్వినియోగం అయ్యాయి. ఓటు బ్యాంక్ పథకాలకు పంచడానికి ఉపయోగించడంతో వాటి వల్ల సంపద సృష్టి జరగలేదు. ఆదాయం పెరగలేదు. పైగా మద్యం వంటి వ్యవహారాల్లో





పాతికేళ్ల ఆదాయాన్ని తాకట్టు పెట్టశారు. కేవలం వడ్డీకే ఇరవై నాలుగు వేల కోట్లు కట్టాల్సి వచ్చిందని నారా లోకేష్ ట్వీట్ చేశారు.

**బాధ్యత లేని పాలనతో భవిష్యత్ అంధకారం**

ఐదేళ్లకు ప్రజలు అధికారం ఇస్తే ప్రజలను తాకట్టు పెట్టేసి వచ్చే ముప్పై ఏళ్ల ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టేసి అప్పులు తెచ్చి దుర్వినియోగం చేశారు. ఇప్పుడు అవే ప్రజలకు పెను సమస్యగా మారుతున్నాయి. పాలకులకు ఏ పని చేయాలన్నా ఆర్థిక వెసులుబాటు లేకుండా అయిపోయింది. ఇప్పుడు అప్పులు చేస్తున్నా.. ఆ అప్పులు వడ్డీలు.. వాయిదాలు కట్టుకోవడానికి సరిపోతుంది. ఇంకా ఎక్కువ కట్టాల్సి వస్తోంది. ఒకప్పుడు అప్పులతో కనీసం అభివృద్ధి పనులు చేసేవారు. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది.

# గుండె చప్పుడు విందాం



మనిషి శరీరంలో అన్నీ ప్రధాన అవయవాలే! అయితే గుండె తర్వాతే మరేదైనా అనిపిస్తుంది. లయ తప్పకుండా కొట్టుకుంటూ మనిషి ప్రాణాన్ని నిరంతరం కాపాడేది గుండెకాయే! అయితే, హృదయం చుట్టూ ఎన్నో అపోహలు ఉన్నాయి. హృద్రోగానికి సంబంధించి ఎన్నో అభిప్రాయాలు మనలో పేరుకుపోయాయి. గుండె జబ్బు ముప్పు ఎవరికి, ఎంత వరకు ఉంటుందో తెలుసుకుంటే.. కాస్త గుండె దిటువు చేసుకోవచ్చు. గుండె వేగంగా కొట్టుకోవడంగుండెపోటుకు సూచనా? కాదు! వ్యాయామం, ఇతర కఠినమైన శారీరక శ్రమ చేస్తున్న సందర్భాల్లో గుండె వేగంగా కొట్టుకోవడం సహజమే.

### మాంసాహారులకు హృద్రోగాల ముప్పు ఎక్కువా?

హృద్రోగాలను నియంత్రించడంలో మంచి ఆహారానిది ప్రధాన పాత్ర. సరైన పోషకాలు ఉన్న ఆహారం తీసుకుంటే గుండె వ్యాధుల ముప్పును తప్పించుకోవచ్చు. మొత్తానికి మంచి జీవనశైలితో సంపూర్ణమైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటే, అది ఊపిరితిత్తుల వ్యాధికి సంకేతమా? శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అంటే, అది గుండెకు సంబంధించిన, గుండెకు సంబంధించని వ్యాధులకు సంకేతం. వీటిలో సీఓపీడీ, న్యుమోనియా, ఎనీమియా, ఆందోళన, గుండె లయలో తేడాలు (ఎట్రియల్ ఫైబ్రిలేషన్) లాంటివి ఉంటాయి. కానీ అత్యంత సాధారణమైంది మాత్రం గుండెపోటు. గుండెపోటు గురించి తెలుసుకోవడానికి ఏకైక మార్గం ఛాతీలో నొప్పి రావడమేనా? సినిమాల్లో చూసినట్లు ఛాతీనొప్పి అన్నివేళలా గుండెపోటుకు దారితీయదు. ఛాతీలో నొప్పితోపాటు బలహీనంగా ఉండటం, తలలో తేలికగా అనిపించడం, లేదంటే మూర్ఛ వచ్చినట్లుగా ఉండటం గుండెపోటు లక్షణాలు. ఇంకా చల్లటి చెమటలు పట్టడం, నొప్పిగా అనిపించడం, దవడల్లో ఇబ్బందిగా ఉండటం, మెడ లేదా వెన్నులో నొప్పి, ఒకటి లేదా రెండు చేతులూ, భుజాల్లో ఇబ్బందిగా ఉండటం, శ్వాస తక్కువ కాలం కొనసాగడం కూడా గుండెపోటుకు సంకేతాలు.

### బలమైన శరీరం బలమైన గుండె నిజమేనా?

భారీ కండరాలు ఉన్నవాళ్లను చూసి ఫిట్‌గా ఉన్నారని అనుకోవడం సహజం. ఇది అన్నిసార్లూ నిజం కాదు. పైపెచ్చు కండరాల నిర్మాణం కోసం శరీరానికి సరిపడని సప్లిమెంట్లను తీసుకుంటే కనుక, గుండెపోటు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లే.

### ఆటల్లో ఉన్నవారికి గుండెపోటు రాదా?

షేన్‌వార్న్ లాంటి ఆటగాళ్లు, సిద్ధార్థ శుక్లా లాంటి ఫిట్ సెలెబ్రిటీలు, గాయకుడు కేకే గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. కాబట్టి, ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యానికి సంబంధించి వైద్యులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకుంటేనే మంచిది.

### గుండె మీద నిద్ర ప్రభావం చూపించదా?

ఆటంకాలు ఎక్కువగా ఉన్న నిద్ర, గురక ఫలితంగా రక్తపోటు పెరుగుతుంది. దాంతో గుండెపోటు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువే ఉంటాయి. కనీసం 6 నుంచి 8 గంటల నిద్ర తప్పనిసరి.

### గుండెపోటు ముప్పు పట్టణవాసులకు ఎక్కువగా ఉంటుందా?

ఇది చాలా మందిలో నెలకొన్న అపోహ. చాలా అధ్యయనాల్లో కూడా గత కొన్నేళ్లుగా గుండెపోటు ముప్పు ఇంతలంతలైనట్లు తేలింది. దీనికి అనారోగ్యకరమైన జీవనశైలి ప్రధాన కారణం. జీవితంలో ఎదురయ్యే వాస్తవాల నుంచి పాఠాలు నేర్చుకోకపోతే, ప్రమాదాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సి వస్తుంది. కాబట్టి, వాస్తవాలను తెలుసుకుంటే ఎప్పటికీ మంచిది.


# మాఫీ హామీకే మాఫీ



దగా అంటే ఏమిటో.. మోసం ఎలా చేయవచ్చో.. రాష్ట్ర రైతాంగానికి తెలిసివచ్చినట్టుగా మరెవరికీ అనుభవంలోకి రాలేదు. నమ్మి నానపోస్తే పుచ్చి బుర్రలైన కాంగ్రెస్ సర్కారు తీరే అందుకు కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అరచేతిలో స్వర్గం చూపినట్టు అన్నదాతలకు రైతు భరోసా ఆశచూపి అసలు రైతుబంధుకు ఎసరుపెట్టింది. ఈ కీలక హామీ అమలుపై అర్హులెవరో, అనర్హులెవరో తేలుస్తామనే సాకుతో మోకాలడ్డుపెట్టి ఏడాది కావస్తున్నది. ఇంకా మార్గదర్శకాలు, విధివిధానాలు, కమిటీలు, నివేదికలంటూ తాత్సారం చేస్తూనే ఉన్నది. టింగ్ టింగ్‌మని మోగే సెల్‌ఫోన్లు మూగబోయాయి. వడ్డీ వ్యాపారుల నుంచి రైతులను విముక్తం చేయాలన్న సమున్నత లక్ష్యం తో నాటి కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధుతో పాటు ఆపద కాలంలో ఆదుకునేందుకు రైతుబీమా పథకాన్ని కూడా అమలు చేసింది. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కాలాలు మారుతున్నా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం మాత్రం పడుతున్న దాఖలా కనిపించడం లేదు. లెక్కాపత్రం ఖరారు కాని కారణంగా కాంగ్రెస్ ఇచ్చిన మరో హామీ అయిన పంటల బీమా ఇంకా పట్టాలెక్కనే లేదు. ఇక మూడోది, రైతు కు అతి ముఖ్యమైనదీ అయిన రుణమాఫీ ఓ ప్రహసనంలా తయారైం ది. ఏడాదికాలంలో సర్కారు రుణమాఫీపై వేసినన్ని కుప్పిగంతులు మరి దేనిమీదా వేయలేదేమో. రేపుమాపనే బుకాయింపులకు ఇక తెరపడినట్టే. సర్కారు తీరును పసిగట్టినవారు ఎప్పుడో ఆశలు వదులుకున్నారు. ఇంకా ఆశలు పెట్టుకున్నవారికి ఇంతే సంగతులు అని చావుకబురు చల్లగా చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. వందరోజుల్లోనే రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎవరూ అప్పు తిరిగి కట్టరాదని, సోనియాగాంధీ కడతారని పీసీసీ అధ్యక్షుడి హోదాలో నాడు రేవంత్‌రెడ్డినే స్వయంగా అన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సవాలక్ష సాకులతో ఎగ్గొట్టాలని చూశా రు. ఇప్పుడు సినిమా పూర్తి కాకుండానే సీఎం రేవంత్ 'ఎండ్ కార్డు' వేశారు. మొదట్లో రూ.39,000 కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పిన సర్కారే క్రమంగా అంచనాలను రూ.31 వేల కోట్లకు తగ్గించింది. మళ్లీ ఇప్పుడు రూ.20 వేల కోట్లతో సరిపెట్టి కాంగ్రెస్ పార్టీ తన నిజ స్వరూపాన్ని బహిర్గతం చేసుకున్నది. పంచపాండవుల సామెతను గుర్తు చేస్తూ హల్లికి హల్లి, సున్నకు సున్న అని సరిపెట్టి చివరి విడత పూర్తయిందని దబాయించడం, బ్యాంకర్ల తప్పిదాలతో అంచనా రూ.11 వేల కోట్లు పెరిగిందని బుకాయించడం సీఎం రేవంత్‌కే చెల్లింది. తెల్ల రేషన్‌కార్డు లేని వాళ్లు, రూ.2 లక్షల పైచిలుకు రుణాలు కలిగినవాళ్ల మాటేమిటనేది ప్రశ్నగానే మిగిలింది. రైతులు నల్లచట్టాలపై ఢిల్లీని ముట్టడించినప్పుడు వారి పక్షాన ఉన్న ట్టు కల్లబొల్లి కబుర్లు చెప్పిన కాంగ్రెస్‌కు రైతులపై ప్రేమ ఏ మాత్రం ఉందో రాష్ట్ర సర్కారు హామీలపై వేసిన కుప్పిగంతులే తెలియజేస్తున్నాయి. మరోవైపు భూముల స్వాధీనం పేరిట సాగిస్తున్న పోలీసు రాజ్యాన్ని మనం ఇప్పుడు చూస్తున్నాం. రైతన్నలు తిరగబడి విరగపోట్లు పొడిస్తే ప్రభుత్వం పలాయనం చిత్తగించడమూ జరుగుతున్నది. అమలు సాధ్యం కాని హామీలు, ఆపై గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న గారడీ తేటతెల్లమైపోయింది. అలవిమాలిన హామీలు ఇవ్వొద్దంటూ ఆ పార్టీ పెద్దలే సన్నాయి నొక్కులు నొక్కడం విడ్డూరం. కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి ఇది నిదర్శనం. ఎడాపెడా హామీలు ఇచ్చేసి, కొర్రీలతో కోతలు పెట్టే మోసకారి ధోరణిపై అన్నదాత కన్నెర్రజేసే రోజులు ఎంతో దూరంలో లేవని రేవంత్‌రెడ్డి సర్కార్ గుర్తిస్తే మంచిది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సవాలక్ష సాకులతో ఎగ్గొట్టాలని చూశా రు. ఇప్పుడు సినిమా పూర్తి కాకుండానే సీఎం రేవంత్ 'ఎండ్ కార్డు' వేశారు. మొదట్లో రూ.39,000 కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పిన సర్కారే క్రమంగా అంచనాలను రూ.31 వేల కోట్లకు తగ్గించింది. మళ్లీ ఇప్పుడు రూ.20 వేల కోట్లతో సరిపెట్టి కాంగ్రెస్ పార్టీ తన నిజ స్వరూపాన్ని బహిర్గతం చేసుకున్నది. పంచపాండవుల సామెతను గుర్తు చేస్తూ హల్లికి హల్లి, సున్నకు సున్న అని సరిపెట్టి చివరి విడత పూర్తయిందని దబాయించడం, బ్యాంకర్ల తప్పిదాలతో అంచనా రూ.11 వేల కోట్లు పెరిగిందని బుకాయించడం సీఎం రేవంత్‌కే చెల్లింది.

# మళ్లీ కల్లోలితం తెలంగాణ కకావికలం

రోజువారీ అలవాటులో భాగంగా సోమవారం దినపత్రిక చేతిలోకి తీసుకోగానే పతాకవార్తగా తుపాకుల మోత కంటపడింది. ఏటూరునాగారం అడవుల్లో ఏడుగురికాల్చివేత దుర్వార్తను చదవాల్సి రావడం బాధాకరం. పదేండ్ల కిందట ప్రతి ఉదయం మోసుకొచ్చే నెత్తుటి సమాచారమే మళ్లీ పునరావృతమైపోయింది. వినకూడని,కనకూడని, కలలో కూడా రాకూడదనుకునే రాజ్యం రాసే రక్త చరిత్రను, మళ్లీ తెలంగాణ చదువుకోవాల్సిన దుస్థితి దాపురించింది. పాత దుర్దినాలు మరిచి, పదేండ్ల పాటు ప్రగతి వార్తలకు అలవాటు పడిన సమాజం, ఏడాదిగా ప్రభుత్వం నోటి నుంచి జాలువారుతున్న అబద్ధాన్ని, విసురుతున్న చేతి వాటాన్ని, మోపుతున్న నిర్బంధాన్నిచవిచూస్తున్నది. ఏడాదిలోనే అంతటా అలజడి, అన్ని వర్గాల్లోనూ ఆందోళన అలుముకున్నది. రాష్ట్రాన్ని వెనక్కి నడిపిస్తూ, ప్రజలను నిర్బంధంలోకి నెడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ సాగిస్తున్న అమానవీయ పరిపాలనపై అందరిలో ఆవేదన నిండుకున్నది. రాష్ట్ర ఆవిర్భావానికి మునుపు ఎలాంటి భయానక భౌతిక పరిస్థితి తెలంగాణలో ఉండేదో, ఏడాదిగా అదే విధమైన గడ్డుకాలం అన్ని గడపల్లోకి వచ్చిపడింది. అలజడి, ఆందోళన, అణచివేత అంతటా మళ్లీ వర్ధిల్లుతున్నది. పల్లెల్లో ఇనుప బూట్ల కవాతు, లాఠీల కోలాటం, సంకెళ్ల సవ్వడి, తుపాకుల గర్జన మళ్లీ మామూలైపోయింది. అక్రమ అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్ల వార్తలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇప్పుడు తెలంగాణ నిప్పుల కుంపటిని నెత్తిన పెట్టుకొని దుఃఖిస్తున్నది. తెలంగాణకు మళ్లీ ఏ దుస్థితి రాకూడదనుకున్నామో, అదే విషమ పరిస్థితి రాష్ట్రమంతటా విస్తారమైపోయింది. శనివారం నాడు పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి బీఆర్‌ఎస్ కేంద్ర కార్యాలయానికి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర సర్కార్ సాగిస్తున్న దారుణ దమనకాండకు వ్యతిరేకంగా, దేశ రాజధానిలో నిర్వహిస్తున్న సభకు విపక్ష పార్టీల మద్దతు కోరుతూ, తెలంగాణ భవన్‌కు వారొచ్చారు. ఆ సందర్భంగా కేంద్ర సర్కారే కాదు, రేవంత్‌రెడ్డి సర్కార్ కూడా హక్కుల హననంలో ఏడాదిలోనే ఎలా కర్కోటకంగా వ్యవహరిస్తున్నదో వారితో చర్చకు వచ్చింది. ఎన్నికలకు ముందు ఏడో గ్యారెంటీ పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిన స్వేచ్ఛను, నేడు ఎలా చెరసాలల్లో ఖైదు చేస్తున్నారనే అంశంపై లోతైన చర్చే నడిచింది. ఇప్పుడు రాష్ట్రమే ఆంక్షల వలయంలో, నిర్బంధం నీడలో విలవిలలాడుతున్నది. ఈ వికారమైన మార్పును నిలువరించకపోతే, తెలంగాణ స్వాభావిక ఔన్నత్యం మసకబారిపోతుందని అందరం చర్చించుకున్నాం. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి పోరులో, పరుగులో భాగంగా, ప్రభుత్వంలోని వ్యవస్థగత సంస్థల ఏమరుపాటుతో ఒకటో రెండో పొరపాట్లు దొర్లి ఉండవచ్చు. కానీ, వికాసానికి విరుద్ధంగా నేడు రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రయోగిస్తున్న దమనకాండ రాష్ట్రానికి ప్రమాదకరంగా మారిపోయింది. దేశంలో ప్రభుత్వాల పగ్గాలు వివిధ కారణాలతోనో, ప్రేరకాల ప్రభావ రీత్యానో రాజకీయ పార్టీల చేతులు మారడం సాధారణంగా జరిగేదే. కానీ, మారిన ప్రభుత్వం ఏ నమూనా నెత్తిన పెట్టుకొని నడుస్తున్నదనేది తొలి ఏడాది పాలనలో తేటతెల్లమైపోతుంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 2 రూపాయలకు కిలో బియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, బలహీన వర్గాల సంక్షేమం లాంటి అనేక అభ్యుదయ పథకాలు అమలుపరిచిన ఎన్టీఆర్ సర్కార్ కూడా 1989 ఎన్నికల్లో ఓడిపోయింది. కానీ, తదనంతర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను ఎలా తగులబెట్టిందో, తర్వాతి ఎన్నికల్లో ఏం జరిగిందో చరిత్రలో ఉండనే ఉన్నది. కాంగ్రెస్ చరిత్ర, రేవంత్‌రెడ్డి లాంటి వారి నేపథ్యం, స్వభావం తెలిసి తెలిసి, మధ్య తరగతి, బుద్ధి జీవులు మళ్లీ హస్తం పార్టీ విష ప్రచారం వలకు ఎరకావడమే తెలంగాణకు ఇక్కట్లు తెచ్చిపెట్టింది. తెలంగాణ పునాది సమూహమైన సామాజిక వర్గాలకు ఉన్న రాజకీయ స్పష్టత, నాలుగు అడుగులు ముందుకు జరిగిన వర్గాలకు



కరువవ్వడం వల్ల, ఇప్పుడు మళ్లీ తెలంగాణ తల్లడిల్లుతున్నది. కడుక్కున్న చేతులు ప్రదర్శించినంత మాత్రాన, నేర చరిత్ర, స్వభావం ఏ సంస్థ నుంచైనా, అందునా కాంగ్రెస్ నుంచి మాయమైపోతుందా..?. దానివల్లనే కాంగ్రెస్ మార్క్ అమానవీయ పరిపాలనను ఏడాదిగా ఎదుర్కోక తప్పటం లేదు. చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పెంచిన జైళ్లు, పండించిన వంచన, పారించిన నెత్తురు అవగాహనపరులకు తెలియదా..? వృద్ధిని ఉరికొయ్యకు వేలాడదీసే హస్తం పార్టీ ప్రభుత్వాల సహజత్వం, దశాబ్దాలుగా మన దేశం, రాష్ట్రం మోసిన సత్యం మరిస్తే ఎలా..?. ప్రభావితవర్గాల తొందరపాటు, సమాజానికి ఎంత నష్టం చేస్తుందో, తెలంగాణకు అనుభవంలోకి వచ్చింది. సొంత ఊరిలో మాజీ సర్పంచ్ మరణానికి కారణమవ్వడమేకాక, స్వప్రయోజనాల కోసం, సొంత నియోజకవర్గ పేద, గిరిజన రైతులను హింసించి, జైళ్లపాలు చేసిన రేవంత్‌రెడ్డి సర్కార్, రాష్ట్రాన్ని మాత్రం వదిలేస్తుందా..?. అందుకే ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు, న్యాయం అడిగినోళ్లందరికీ బేడీలు తొడిగేస్తున్నది. నిర్బంధాన్ని విస్తరించి, జనాన్ని భయంతో నిలువరించడం ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుంది? ప్రజలపై రాజ్యహింస విజయం సాధించిన చరిత్ర ఏ దేశంలో, రాష్ట్రంలోనైనా ఉన్న దా..?. అయినా సరే అవకాశం దొరికిన ప్రతిసారి కాంగ్రెస్ అదే నియంతృత్వ నమూనాను అనుసరించడం సర్వ సాధారణం. ఏడాదిలో ఎన్ని సర్కార్ నేరాలు తెలంగాణలో జరిగా యో లెక్కే లేదు. సీఎం రేవంత్ సొంత జిల్లాలోనే షాద్‌నగర్‌లో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ సంఘటన, నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులపై థర్డ్ డిగ్రీ, బీఆర్‌ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణ హత్య, లగచర్లలో గిరిజనులపై అమానుషం ఇలా ఎన్నో దారుణాలు యథేచ్ఛగా జరిగిపోయాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, అక్రమ కేసులు షరామామూలైపోయాయి. ప్రధాన విపక్షమైన బీఆర్‌ఎస్ నేతలపైనే రెండు వేలకు పైగా అక్రమ కేసు లు నమోదు చేసి, కాంగ్రెస్ సర్కార్ తన వికృత నైజాన్ని చూపెట్టింది. ప్రజాసంఘాలు, పౌరహ క్కుల సంస్థలపై సహితం ఉక్కుపాదం మోపు తూ, ప్రజాస్వామ్య నిరసనలపై సర్కారే హింస ను ప్రయోగిస్తున్నది. తెలంగాణ ఉద్యమ సమయంలో థర్డీ యాక్ట్ అమలులో లేదు. కానీ, రేవంత్ సర్కార్ తెలంగాణ జిల్లాల్లో నెలల పాటు థర్టీ యాక్ట్ అమలుపరుస్తూ, సభలూ, సమావేశాలు, నిరసనలపై ఉక్కుపాదం మోపింది. ఏడాదిలోనే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు ఇలా తెలంగాణ అడవి బూటకపు ఎన్‌కౌంటర్లకు కేంద్రంగా మార్చివేయబడింది. చివరికి ఎదురుకాల్పులపై నిజ నిర్ధారణ కోసం వెళ్లిన పౌరహక్కుల సంఘం నేతలు, మేధావులను అక్రమంగా అరెస్టు చేసేశారు. ఈ విధమైన రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్బంధ విధానం చివరికి సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో నెలకొన్న దుస్థితిని పరిశీలించే హక్కునూ ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్‌కు నిరాకరిస్తున్నది. సర్కార్ నిర్లక్ష్యానికి దాదాపు 50 మంది గురుకుల, సంక్షేమ వసతిగృహాల విద్యార్థులు బలైపోయారు. చావు తో యుద్ధం చేసి శైలజ అనే గురుకుల విద్యార్థిని చివరికి నిమ్స్‌లో తనువు చాలించింది. వివిధ రంగాల్లో పేదవర్గాల విద్యార్థులు ఎదిగి, తెలంగాణకు వేల కోట్ల సంపదగా మారాలనే మానవీయ సంకల్పంతో, స్వరాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గురుకులాలను తీర్చిదిద్దింది. అలాంటి ఆధునిక వికాసాలయాలను రేవంత్‌రెడ్డి సర్కార్ విధ్వంసం చేయడానికి వేగంగా పావులు కదుపుతున్నది. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని ఐదుగురు సభ్యుల బృందంలో ఒకడినైన నేనూ, వారితోపాటు క్షేత్రస్థాయి పరిస్థితిని అధ్యయనం చేయడానికి షేరిగూడ గురుకులానికి వెళ్లాను. ఆ సందర్భంగా 'అన్నం సరిగ్గా పెట్టకున్నా సరే చదువు కూడా సరిగ్గా చెప్పకపోతే మా బతుకులు ఏం కావాలి సార్' అని ఒక విద్యార్థి మాతో ఆవేదనగా మాట్లాడుతుంటే, మాకు ఎనలేని బాధ కలిగింది. ఎన్ని కఠిన పరిస్థితులనైనా ఎదుర్కొని, ఎదగాలని ఆశ పడుతున్న వర్గాల విద్యార్థులకు, అవకాశాలనూ సర్కారే నిరాకరిస్తే, దూరం చేస్తే, వారికి నిజంగానే మరో మార్గమేది? నెహ్రూ అన్నట్టు బహుళార్థక సాధక సాగు నీ టి ప్రాజెక్టుల్లాగానే, సంక్షేమ వసతిగృహాలు సైతం ఆధునిక దేవాలయాలే. పేదరికం, వివక్ష తదితర సామాజిక అంతరాల అంతానికి, ఈ రెండూ అత్యంత కీలకమైనవి. అయినా విధ్వంసాన్ని నమ్ముకున్న రేవంత్ సర్కార్, కాళేశ్వరం కూలిపోవాలని కలగంటున్నట్టే, గురుకులాలు కూడా మూతపడాలని ఉబలాటపడకుండా ఉం టుందా..? పాలకుడి నిర్లక్ష్యం, అహంకారం సమాజానికి ఎంత నష్టం చేస్తుందో రేవంత్ సర్కార్ పాలనాతీరుతో తెలిసిపోయింది. 'ఏడాదిలో ఏమవుతుంది/ ఇంకా కొన్నాళ్లాగమంది/ చెల్లాచెదురైన తెలుగు వారంతా/ తెల్లబోయి చూశారు' అని శరచ్చంద్రిక (ఖడ్గ సృష్టి) లో శ్రీశ్రీ గారు రాసినట్టు, నేడు రేవంత్ రెడ్డి సర్కార్ తీరుకు, తెలంగాణ జనమంతా విస్తుపోయి చూస్తున్నారు. గ్యారెంటీల అమలు దేవుడెరుగు, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో, అసహజ వాతావరణాన్ని సర్కారే సృష్టిస్తుండటం దారుణం. ప్రజల పట్ల సానుకూల దృక్పథం లేని వికార స్వభావాన్ని ప్రభుత్వం పదే పదే ప్రదర్శిస్తున్నది. కూల్చివేతలు, కాల్చివేతల విధానాన్ని అవాహ నం చేసుకున్న రేవంత్ సర్కార్, రాష్ట్రాన్ని మళ్లీ ప్రపంచ బ్యాంకు విధానాలకు ప్రయోగశాలగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నది. 'పాలన ఏం పాలన.. ఇది ఫాసిస్ట్ పాలన.. కాంగ్రెస్ పాలన. కర్కశ మూకల పాలన.. పాలన, ఇది ఏమి పాల న' అని ఎనభై దశకంలో జనం పాడుకున్న పాట మళ్లీ యథాతథంగా పాడుకునే పరిస్థితులు పునరావృతమయ్యాయి. వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ, ఉపాధి, సేవల రంగాల్లో సంక్షోభం సృష్టిం చి, వరల్డ్ బ్యాంక్ దయాదాక్షిణ్యాల ఆధారిత రాష్ట్రంగా మలిచే కుట్రలు అమలవుతున్నాయి. పదేండ్ల ప్రగతి కష్టపడి కూడబెట్టుకొని దొంగల పాలు చేసినట్టయింది. అయినా నేడు తిరగబడుతున్న తెలంగాణ మళ్లీ తన ఆత్మగౌరవాన్ని, అస్తి త్వాన్ని కచ్చితంగా నిలబెట్టుకొని తీరుతుంది.

# పురుషులకే ఎక్కువ ముప్పు

ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు మరికొన్ని క్యాన్సర్ల బారినపడుతూ పురుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. క్యాన్సర్‌కు ఆడ, మగ, చిన్న, పెద్ద తేడా లేదు. కానీ, మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పొగాకు ఉత్పత్తుల వాడకం, జన్యుపరమైన సమస్యల కారణంగా మగవాళ్లు అధికంగా క్యాన్సర్ రోగాల బారినపడుతున్నారు. మగవాళ్లని వెంటాడుతున్న క్యాన్సర్‌లపట్ల వాళ్లకు అవగాహన ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పురుషులకు ఎలాంటి క్యాన్సర్లు ఎక్కువ వస్తున్నాయి? వాటికి కారణాలు, చికిత్సతోపాటు ఆ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నేటి ఊపిరిలో తెలుసుకుందాం. క్యాన్సర్.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. దీని బారినపడుతున్న వాళ్లు ఏటా పెరుగుతున్నారు. ఈ వ్యాధి సోకే సగటు వయసు కూడా తగ్గిపోతున్నది. ఆధునిక వైద్య విధానాలు, సాంకేతిక పద్ధతుల్లో ఎంతో అభివృద్ధి జరిగింది. వీటి ద్వారా క్యాన్సర్‌ని గుర్తించడం, చికిత్స చేయడంలో ఎంతో మార్పు వచ్చింది. అయినా అవగాహనారాహిత్యం వల్ల క్యాన్సర్ మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌తోపాటు నోటి క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, చర్మ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నవాళ్లలో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు.

### సిగ్గుపడితే సమస్యే...

క్యాన్సర్ బారినపడిన పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లే ఎక్కువ. సాధారణ క్యాన్సర్లతోపాటు పురుషులకు మాత్రమే వచ్చే ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడేవాళ్లు పెరగడం ఆందోళన కలిగించే పరిణామం. పురుష జననేంద్రియ వ్యవస్థలో ప్రొస్టేట్ అనే గ్రంథి ఉంటుంది. ఇందులో వీర్యం ఉత్పత్తి అవుతుంది. అలాగే మూత్ర విసర్జన, వీర్యస?లనాలను ఇది నియంత్రిస్తుంది. ఈ గ్రంథి మూత్రం రావడం, మూత్ర విసర్జన ఆపడం వంటి (స్విచ్చింగ్) నియంత్రణలకు ప్రేరణనిస్తుంది. మూత్రాశయానికి కింద, పురుష నాళానికి పైన ప్రొస్టేట్ గ్రంథి కడుపులో అమరి ఉంటుంది. ఇది పురుష జననాంగాలకు సమీపంలో ఉంటుంది. ఈ గ్రంథికి క్యాన్సర్ సోకితే దానిని ప్రొస్టేట్ క్యాన్సర్ అంటారు. ప్రొస్టేట్ గ్రంథి క్యాన్సర్ బారినపడినప్పుడు మూత్రం విసర్జనలో తేడాలుంటాయి. మంట లేదా నొప్పి, మూత్ర విసర్జన పూర్తయిన భావన కలగకపోవడం లాంటి మార్పులుంటాయి. అలసట ఉంటుంది. ఈ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. పరీక్షలు చేయించుకోరు. అందువల్ల ప్రొస్టేట్ క్యాన్సర్‌ని చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. తొలి దశల్లో గుర్తిస్తే ఏ క్యాన్సర్‌ని అయినా తేలిగ్గా నివారించవచ్చు. కానీ, ప్రొస్టేట్ క్యాన్సర్ లక్షణాలు తొందరగా బయటపడకపోవడం, బయటపడినా గుర్తించకపోవడం వల్లనే చివరి దశల్లో ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్నారు. కాబట్టి మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి బారినపడకుండా మగవాళ్లు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### పరీక్షలే పరిష్కారం...

పురుషుల్లో.. కడుపులో జననాంగాలకు సమీపంలో నొప్పి కలిగితే ఇతర నొప్పి అనుకుని వదిలేస్తుంటారు. కొంతమంది ఆ నొప్పి గురించి అవగాహన లేక, ఉన్నా చెప్పుకోవడానికి సిగ్గుపడతారు. అదే తగ్గిపోతుందిలే అనే భావనతో ఉంటారు. కొన్నాళ్ల తర్వాత సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదిస్తారు. ఇలాంటి సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రొస్టేట్ క్యాన్సర్‌ని గుర్తించే ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్‌ఏ) రక్త పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష క్యాన్సర్‌ని నిర్ధారించలేదు. కాబట్టి ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ స్థాయిని బట్టి తర్వాత ఎం.ఆర్.ఐ., బయాప్సీ పరీక్షలు కూడా చేయించుకోవాలి. సాధారణంగా 50 ఏళు దాటిన పురుషులు ఏడాదికి ఒకసారి ప్రొస్టేట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి. ప్రొస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష ద్వారా ప్రొస్టేట్ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తారు. ఒకవేళ తండ్రి, తల్లి వైపు రక్తసంబంధీకుల్లో ఎవరైనా ప్రొస్టేట్ క్యాన్సర్ బారినపడితే 40 ఏళ్ల వయసు నుంచే ఏడాదికి ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలి.

### పుట్టుమచ్చలతో పొంచి ఉన్న ముప్పు...

స్త్రీ, పురుషుల్లో చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు కొన్ని సందర్భాల్లో చర్మ క్యాన్సర్‌లకు దారితీయొచ్చు. అందుకని చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు పరిమాణంలో, ఆకారంలో మార్పులు గుర్తిస్తే వైద్యులను సంప్రదించాలి. చర్మంపై ఉన్న పుట్టుమచ్చలు సాధారణమైనవా లేక క్యాన్సర్ మచ్చలో నిర్ధారించేందుకు ఏబీసీడీఈ పద్ధతిని అనుసరించాలి. ఏబీసీడీఈ పద్ధతి అంటే ఏ- ఒక పుట్టుమచ్చను రెండు అర్ధ భాగాలుగా విభజించి చూసినప్పుడు రెండు భాగాలు ఒకేలా ఉండకూడదు. బీ- పుట్టుమచ్చ అంచులు లేత రంగులో లేదా గరుకుగా ఉండకూడదు. సీ- పుట్టుమచ్చ రంగులో మార్పు రాకూడదు. డీ- పుట్టుమచ్చ వ్యాసం 1/4 అంగుళం కన్నా ఎక్కువగా ఉండకూడదు. ఈ- పుట్టుమచ్చ చర్మం మీద ఉబ్బెత్తుగా, వాచినట్లుగా ఉండొద్దు. పుట్టుమచ్చను పరిశీలించినప్పుడు పై లక్షణాలు ఉన్నట్లయితే వైద్యుణ్ని సంప్రదించాలి.

### పెద్దపేగు క్యాన్సర్...

పెద్దపేగులో తొలుత చిన్న గుల్లలు ఏర్పడి, అవి క్రమంగా క్యాన్సర్ కణుతులుగా మార్పుచెందే ప్రమాదం ఉంది. ఈ లక్షణాలు తరచుగా ఎదుర్కొంటుంటే పెద్దపేగు క్యాన్సర్‌గా అనుమానించాలి. ఆలస్యం చేయకుండా వైద్యులతో నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలి. డయేరియా, మలబద్ధకం సమస్యలు దీర్ఘకాలంగా ఉండటం. పొత్తికడుపు భాగంలో నొప్పి లేదా పట్టేసినట్లు ఉండటం. ఆకస్మికంగా బరువు తగ్గడం. మలద్వారం వద్ద రక్తస్రావం కావడం, మలంలో రక్తం పడటం. వీరు అప్రమత్తంగా ఉండాలి గతంలో క్యాన్సర్ వచ్చి తగ్గిన వారు. అల్సరేటివ్ కొలైటిస్ ఉన్నవారు. రక్త సంబంధీకుల్లో (తల్లిదండ్రులు, తోడబుట్టినవారు, పిల్లలు)ఎవరికైనా క్యాన్సర్ ఉన్నట్లు తేలితే అప్రమత్తంగా ఉండాలి. ఈ తరహా ఇబ్బందులు ఉన్నట్లయితే ప్రతి మూడేండ్లకు ఒకసారి ఎఫ్‌వోబీటీ, ఫ్లెక్సిబుల్ సిగ్మాయిడో స్కోపి వంటి పరీక్షలు చేయించాలి.



### ఓరల్ క్యాన్సర్...

భారత దేశంలో రోజురోజుకు పెరుగుతున్న పెరుగుతున్న క్యాన్సర్ కేసుల్లో నోటి (ఓరల్) క్యాన్సర్‌లు ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఈ రోగుల్లోనూ పురుషులే అధికంగా ఉన్నారు. అందుకని ప్రతి వ్యక్తికీ నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ ఎంతో అవసరం. సాధారణంగా నోటిలో కలిగే ప్రాథమిక మార్పుల వల్ల కూడా ఈ రుగ్మతను ఆరంభ దశలో గుర్తించవచ్చు. పొగాకు ఉత్పత్తులు తినడం, పొగతాగడం, మద్యపానం తదితర కారణాల వల్ల ఈ నోటి క్యాన్సర్ వస్తుంది.

### చికిత్సా పద్ధతులు...

క్యాన్సర్ సోకిన భాగం, వ్యాధి ఉన్న దశ, రోగి వయసు, మెడికల్ హిస్టరీ ఆధారంగా చికిత్సా పద్ధతులు ఆధారపడి ఉంటాయి. సర్జరీ, రేడియేషన్, కీమో, టార్గెటెడ్ థెరపీతోపాటు కొన్నిరకాల సమ్మేళన థెరపీలను కూడా అవసరానికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుంది. తొలి దశలోనే వ్యాధిని గుర్తిస్తే స్టేజ్-1, స్టేజ్-2లో కూడా కేవలం సర్జరీతోనే వ్యాధిని శాశ్వతంగా నయం చేయవచ్చు. సర్జరీ తర్వాత పునర్నిర్మాణ శస్త్రచికిత్స అవసరం ఎక్కువగా ఉంటుంది. స్టేజ్-3, 4లో ఉన్న రోగులకు కీమో, రేడియేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. 3 డీసీఆర్‌టీ, వీఎంఏటీ, ఐజీఆర్‌టీ, ఐజీకేటీ, బ్రాకీథెరపీ, బీమ్ థెరపీలాంటి ఆధునిక పద్ధతులతో రేడియోథెరపీ ద్వారా చికిత్స అందించవచ్చు. సాధారణంగా ఈ క్యాన్సర్లకు కీమో థెరపీ పాత్ర తక్కువగా ఉంటుందని చెప్పవచ్చు. కొన్ని సందర్భాలలో కీమోను మిశ్రమ చికిత్సగా అందిస్తారు. ఉపశమనం కోసం పాలియేటివ్ కేర్‌నూ ఉపయోగించాల్సి వస్తుంది.

### నోటి క్యాన్సర్ హెచ్చరికలు..

నోటిలో మార్పులను నిర్లక్ష్యం చేయకూడదు. వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. మద్యపానం, ధూమపానం, గుట్కా, పాన్ మసాలా నమిలే అలవాటు వెంటనే మానుకోవాలి. నోటిలో ఏవైనా గడ్డలు లేదా అసాధారణ మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి, సకాలంలో చికిత్స తీసుకోవాలి. నోటిలో లేదా గొంతులో, చెంపలపై ఏర్పడే పుండ్లను తేలికగా తీసుకోవద్దు. డాక్టర్ చింతమడక సాయిరామ్ క్లినికల్ ఆంకాల జిస్ట్‌ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్.

# బీర్ అంటే తెగ లైక్ చేస్తారా.. రోజుకు ఎంత తాగలంటే



భారతదేశంలో మద్యం తాగే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఎక్కువ తాగితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే, రోజుకు ఎంత తాగితే సురక్షితంగా ఉంటారో ఈ కథనంలో తెలుసుకుందాం..

**బీర్ అంటే తెగ లైక్ చేస్తారా.. రోజుకు ఎంత తాగలంటే..**

భారతదేశంలో మద్యం తాగే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు తాగే ఆల్కహాల్ డ్రింక్స్ లో బీర్ ముందు వరుసలో ఉంది. గోధుమ, బార్లీ వంటి ధాన్యాలను పులియబెట్టడం ద్వారా దీనిని తయారు చేస్తారు. దేశంలో అనేక రకాల బీర్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆల్కహాలిక్ డ్రింక్‌లో 4% నుండి 6% ఆల్కహాల్ ఉంటుంది. మితంగా బీర్ తాగితే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ, ఎక్కువైతే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. బీర్ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అప్రయోజనాలు, వారంలో ఎన్ని బీర్లు తాగితే సురక్షితం..? అనే విషయాలను తెలుసుకుందాం..

**14 యూనిట్లు..**

నేషనల్ హెల్త్ సర్వీస్ నివేదిక ప్రకారం, పురుషులు, మహిళలు వారానికి 14 యూనిట్ల కంటే ఎక్కువ మద్యం తాగకూడదు. 14 యూనిట్లు 10 మిల్లీలీటర్లు లేదా 8 గ్రాముల ఆల్కహాల్ తీసుకోవడం మంచిది. ఉదాహరణకు 568 మిల్లీలీటర్ల సాధారణ బీరు క్యాన్‌లో 5% ఆల్కహాల్ ఉంటుంది. ఇందులో దాదాపు 3 యూనిట్ల ఆల్కహాల్ ఉంటుంది. అంటే మీరు ఒక వారంలో 6 క్యాన్ల సాధారణ బీర్ తాగితే మీరు 14 యూనిట్ల పరిమితిలో ఉంటారు. అంతకు మించి తాగితే ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు. అలాగే రెగ్యులర్ డ్రింక్స్ తాగేవారు ప్రతి వారం కనీసం రెండు రోజులు మానేయాలి. ఇలా చేయడం వల్ల ఆల్కహాల్ ప్రభావం నుంచి శరీరం కోలుకోవడానికి సమయం లభిస్తుంది.

**గుండె జబ్బులు..**

ఈ ఆల్కహాలిక్ డ్రింక్‌లో చిన్న మొత్తంలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అవి ఎముకలను దృఢపరుస్తాయి. ఫలితంగా ఎముకల వ్యాధి వచ్చే ప్రమాదం తగ్గుతుంది. జర్నల్ ఆఫ్ న్యూట్రిషనల్ బయోకెమిస్ట్రీలో ప్రచురించబడిన ఒక అధ్యయనంలో బీర్‌లో పాలీఫెనాల్స్ అనే పదార్థాలు ఉన్నాయని తేలింది. పాలీఫెనాల్స్ గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రోజుకు ఒక బీరు తాగే మహిళలు, రెండు బీర్లు తాగే పురుషులకు గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని పరిశోధనలో తేలింది.

**లిమిట్‌కు మించి..**

అధికంగా సేవిస్తే అమృతం విషంగా మారుతుంది అన్న సామెత.. బీరుకు కూడా వర్తిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పరిమితికి మించి బీర్ తాగితే కాలేయం, గుండె సమస్యలు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీ శరీరం డీహైడ్రేట్ గా మారుతుంది. తలనొప్పి, నోరు పొడిబారడం, నీరసం వంటి సమస్యలు వస్తాయి. బీర్ పరిమితికి మించి తాగడం వల్ల నిద్రలేమి సమస్యలు వస్తాయి. అంతేకాకుండా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అందుకే మద్యం పూర్తిగా మానేయడం మంచిది. మద్యం సేవించే అలవాటు ఉన్నవారు లిమిట్‌కు మించి తాగకండి.. మీ ఆరోగ్యం జాగ్రత్త అంటూ నిపుణులు చెబుతున్నారు. సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా ఇవ్వబడింది. పాఠకుల అవగాహన కోసం మాత్రమే అందించాము.

# విటమిన్ బి12 లోపం ఉంటే ఏం చేయాలి..?




మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. ఎర్ర రక్త కణాల తయారీకి, నాడీ మండల వ్యవస్థకు, శరీరంలో శక్తి స్థాయిలకు మనకు విటమిన్ బి12 అవసరం అవుతుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది విటమిన్ బి12 లోపం బారిన పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. 2023లో ప్రచురించబడిన ఓ అధ్యయనం ప్రకారం యుక్త వయస్సులో ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ బి12 లోపంతో బాధపడుతున్నట్లు తేలింది. విటమిన్ బి12 లోపిస్తే మన శరీరం మనకు పలు లక్షణాలు తెలియజేస్తుంది. తీవ్రమైన అలసట, నాడుల సమస్యలు, మెడ, భుజాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే విటమిన్ బి12 లోపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలి. డాక్టర్లు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వీటిని వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే మనం ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.

**శాకాహారుల్లో..**

విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని ఇటీవలే కొందరు సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. సుమారుగా 50 శాతం మంది శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చే చాన్స్ ఉంటుందని వారు అంటున్నారు. ఎందుకంటే విటమిన్ బి12 ముఖ్యంగా మనకు మటన్, కోడిగుడ్లు, పాల ఉత్పత్తుల ద్వారా లభిస్తుంది. అయితే ఈ ఆహారాలను కొందరు శాకాహారులు తీసుకోరు. ఫలితంగా విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. కనుక మాంసాహారుల కంటే శాకాహారుల్లోనే ఈ విటమిన్ లోపం ఏర్పడే అవకాశం ఎక్కువని సైంటిస్టులు చెబుతున్నారు.

**గ్యాస్ ట్రబుల్ ఉంటే..**

ఇక గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారిలోనూ విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఎందుకంటే మనం తినే ఆహారంలో ఉండే విటమిన్ బి12ను శరీరం సరిగ్గా శోషించుకోదు. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. కనుక విటమిన్ బి12 లోపించేందుకు గ్యాస్ ట్రబుల్ కూడా ఒక కారణమని చెప్పవచ్చు. గ్యాస్ ట్రబుల్ సమస్య దీర్ఘకాలికంగా ఉన్నవారు కచ్చితంగా విటమిన్ బి12 లోపం ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. విటమిన్ బి12 లోపం ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. విటమిన్ బి12 ఉండే ఆహారాలను తినాలి.

**వయస్సు మీద పడడం..**

వయస్సు మీద పడడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. వయస్సు మీద పడడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను సరిగ్గా శోషించుకోలేదు. దీని వల్ల విటమిన్ల లోపం ఏర్పడుతుంది. కనుక వయస్సు పైబడుతున్నవారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. కొన్ని రకల మందులను వాడే వారిలోనూ విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. ముఖ్యంగా డయాబెటిస్, గ్యాస్ ట్రబుల్ సమస్యలకు గాను మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుందని చెబుతున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల కారణంగా కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు. విటమిన్ బి12 లోపిస్తే తీవ్రమైన నీరసం ఉంటుంది. చిన్న పనిచేసినా అలసిపోతారు. చేతులు, కాళ్లలో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది లేదా ఆయా భాగాల్లో సూదుల్తో గుచ్చినట్లు అనిపిస్తుంది. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. ఏ పని మీద దృష్టి సారించలేరు. కామెర్లు, నాలుక వాపు వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.

**విటమిన్ బి12 ఉండే ఆహారాలు..**


కనుక విటమిన్ బి12 లోపం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. వారు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వాటిని వాడుకోవాలి. అలాగే ఆహారంలో భాగంగా చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు వంటి వాటిని తీసుకుంటే విటమిన్ బి12 పొందవచ్చు. శాకాహారులు పాలు, చీజ్, పెరుగు వంటి వాటిని తీసుకుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే తృణ ధాన్యాలు, పుట్టగొడుగుల్లోనూ విటమిన్ బి12 లభిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకున్నా కూడా ఈ లోపం నుంచి బయట పడవచ్చు.

# బంగారం మెరుపులు..వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే..?!



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

# ఈ జలపాతంలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతాయట..!



ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జల తరంగాల హెూరు. మనసును పరవశింపచేసే ప్రకృతి అందాల జోరు. ఆధునిక ప్రపంచానికి సుదూరంగా, సహజత్వానికి చేరువగా ఉండి చూపరులను కళ్ళు చెదిరే తన్మయత్వానికి గురిచేసే అందాల జలపాతం హెూగెనక్కల్ . దగ్గరకు వెళ్ళేవరకు ఆనవాలు కూడా కనిపించని ఈ జలపాతానికి కి.మీ. దూరంనుండే ఝుమ్మనే శబ్దం వినిపిస్తుంది. దగ్గరికీ వెళ్లాక మనల్ని మనమే మర్చిపోతాం. భారతీయ నయాగరా జలపాతంగా పిలిచే ఈ జలపాతం అందాలను వానాకాలంలో చూసిన వారెవ్వరైనా ఆనందంతో తడిసిముద్దయిపోతారు. ఈ వానకాలం తప్పకుండా సందర్శించాల్సిన అందాల విడిది హెూగెనక్కల్ వాటర్ పాల్స్ మీకోసం. హెూగెనక్కల్ జలపాతం కావేరీ నది ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడింది.. ఇది తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లాలో ఉంటుంది. బెంగళూరు నుండి 180 కిలోమీటర్లు, ధర్మపురి నుండి 46 కిలోమీటర్లు దూరం లో ఉంటుంది. కార్బొనటైట్ రాళ్ళు దక్షిణాసియాలో, ప్రపంచంలోనే పురాతనమైనవిగా భావిస్తారు. ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జలపాతం.. అమితానందాన్నిచ్చే అనుభూతుల నిలయం. వానకాలంలో ఈ జలపాతం అందాలను చూడడానికి వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. జలపాతం నుండి జాలువారే నీరు రాళ్ళమీద పడినప్పుడు లేచిన నీటి తుంపర్లు పొగలాగా కనిపిస్తుంటుంది. కన్నడంలో హెూగె అనగా పొగ, కల్ అంటే రాయి కలిపి హెూగెనక్కల్ అంటే పొగలు చిమ్మే రాయి లేదా మంచు తుంపరల నుండి వచ్చే శబ్దం అని అర్థం.

**ఎన్నెన్నో జలపాతాలు**

నిజానికి ఇక్కడ ఉన్నది ఒక జలపాతం కాదు. అనేక జలపాతాలు ఉన్నాయి. ఇవన్నీ 250 మీటర్ల ఎత్తు నుండి భూమి మీదకు దూకుతుంటాయి. వర్షపు నీరు కొండ వాలులో ప్రయాణించి హెూగెనక్కల్ దగ్గర నదిలో కలుస్తుంది. ఈ వాటర్ ఫాల్స్ నీరు కావేరి డ్యాం బ్యాక్ వాటర్. కర్ణాటకలోని బ్రహ్మగిరి కొండలలో తలకావేరి వద్ద జన్మించిన కావేరీ నది తూర్పు దిక్కుగా ప్రవహిస్తుంది. కొండ వాలులో ప్రవాహవేగం పెరిగి పిల్ల కాలువలతో కలిసి వడివడిగా ముందుకు సాగుతుంది. హెూగెనక్కల్ చేరేసరికి కావేరీ నది చాలా విశాలంగా తయారై కొండ చరియల మీదు గా కిందికి జారుతూ.. జలపాతాల సమూహాన్ని తయారుచేస్తుంది. ఇక్కడి రెండు కొండలు ఒకే కొండ రెండుగా మధ్యకు నిలువునా చీలినట్లు ఉంటుంది. ఆ చీలికలోనే ప్రవాహం. ఆ ప్రవాహంలో పడవ ప్రయా ణం సాహసమే. జలపాతంలోని నీరు దక్షిణంగా ప్రవహించి స్టాన్లీ జలాశయంలోకి చేరుతాయి. సుమారు 60 చ.మైళ్ళ విస్తీర్ణంలో ఉన్న ఈ జలాశయంపై నిర్మించిన డ్యామ్ ద్వారా జల విద్యుత్తు ఉత్పత్తి అవుతున్నది. అలాగే పంట పొలాలకు సాగు నీరూ అందుతున్నది.

**ఔషధగుణాల నీరు**

హెూగెనక్కల్ ఆరోగ్యపరంగా కూడా ప్రాధాన్యం సంతరించు కుంది. ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతా యంటారు. ఈ ప్రదేశం మసాజ్‌కు ప్రసిద్ధి. ఆయుర్వేద తైలాలతో చేసే మర్దనతో కీళ్లనొప్పులు, అనారోగ్య సమస్యలు తగ్గి పోతాయంటారు. వేలాదిమంది ఈ జలపాతం కింద జలకాలా డుతారు. దానికను గుణంగా ఇక్కడ వంతెనలు ఏర్పాటు చేశారు. ఇక్కడి స్థానికులకు ఆయుర్వేద తైలాల తయారీ ఓ కుటీర పరిశ్రమ.

**అందాలను వీక్షిస్తూ**

బెంగళూరు నుండి ఉదయం బయలు దేరి రాత్రికి తిరిగి బెంగళూరు చేరితే ట్రిప్ థ్రిల్‌గా ఉంటుంది. బెంగళూరులో బయలు దేరినప్పటి నుండి ఎంజాయ్‌మెంట్ మొదలైనట్లే. సిటీ దాటి గ్రామీణ ప్రాంతంలోకి దారి తీసినప్పటి నుండి ప్రకృతి సిద్ధమైన సహజ అందాలు ఒక్కొక్కటిగా కనువిందు చేస్తాయి. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి మల్బరీ తోటలుంటాయి. ఇక్కడ పట్టుపురుగుల పెంపకం కేంద్రాలు ఎక్కువ. వెడల్పాటి ఆకులను సన్నగా కత్తిరించి పురుగులకు ఆహారంగా వేస్తుంటారు. తీసేవాళ్ళు హెూగెనక్కల్‌ను రొమాంటిక్ పాటలు తీయడానికి ఎన్నుకుంటారు.

**వానకాలంలో..**

ఎండాకాలంలో, నీరు ఎక్కువగా లేని సమయంలో ఈ జలపాతంలో తెప్పలపై పయనిస్తారు. వానాకాలంలో నిపుణులైన మత్స్యకారుల సహాయంతో తెప్పల విహారం ఉంటుంది. అత్యంత సాహసంగా సాగే ఈ క్రీడలో వెదురు బద్దలతో తయారు చేసిన ఒక చిన్న బోటును ఉపయోగిస్తారు. హంపి సందర్శనకు వచ్చిన పర్యాటకులు నదిలో తెప్ప ప్రయాణం చేస్తారు. నదిలో తెప్పపై పయానిస్తూ.. హంపి శిథిలాలను చూడడం అద్భుతమైన అనుభూతి. అలల తాకిడి ఎక్కువగా ఉన్న చోట ఈ తెప్ప ప్రయాణం మరింత ఆనందం కలిగిస్తుంది.

**ఎలా వెళ్లాలి?**

తమిళనాడు రాష్ట్రంలో ఉన్నా.. బెంగళూరు నుంచి ఇక్కడికి చేరుకోవడం సులభం. బెంగళూరు వరకు విమా నం, రైలు మార్గాల్లో చేరుకోవాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గం 180 కి.మీ. ఈ ప్రాంతానికి 115 కి.మీ దూరం లో ఉన్న సేలం వరకు రైలు మార్గం ద్వారా వెళ్లి అక్కడి నుంచి టాక్సీలో, బస్సులో హెూగెనక్కల్ చేరుకోవచ్చు. బెంగళూరు నుండి 4గంటల్లో, చెన్నై నుంచి 6 గంటల్లో, సేలం నుంచి 2 గంటల్లో, ధర్మపురి నుంచి గంటలో చేరుకోవచ్చు. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి తివాచీ పరిచినట్లుగా మల్బరీ తోటలు ఉంటాయి.

# చలికాలంలో ఫిట్‌గా ఉండాలంటే..!



చలికాలంలో బరువు తగ్గాలన్నా.. శారీరక, మానసిక ఫిట్‌నెస్ ఉండాలన్నా.. కాస్త సవాళే. మిగతా సీజన్‌లా ఉదయాన్నే నిద్రలేవటం కష్టం. ఈ కష్టమైన పరిస్థితుల మధ్య స్మార్ట్‌గా చలికాలంలో ఫిట్‌గా ఉండాలంటే..! ఫిట్‌గా ఉండాలంటే..! చలికాలంలో బరువు తగ్గాలన్నా.. శారీరక, మానసిక ఫిట్‌నెస్ ఉండాలన్నా.. కాస్త సవాళే. మిగతా సీజన్‌లా ఉదయాన్నే నిద్రలేవటం కష్టం. ఈ కష్టమైన పరిస్థితుల మధ్య స్మార్ట్‌గా వ్యవహరిస్తే ఫిట్‌నెస్‌తో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చు. చలికాలంలో వర్కవుట్స్ చేయకుండా ఉదయాన్నే నడక, రన్నింగ్ చేయటం వల్ల ఉపశమనం పొందుతారు. రక్తప్రసరణ సాఫీగా జరగటమే కాకుండా నిద్రమత్తు వదులుతుంది. జాగింగ్ తర్వాత శరీరాన్ని స్ట్రెచ్ చేయటం చేయాలి. ఎలాంటి గాయాలపాలు కాకుండా జాగ్రత్తగా స్ట్రెచ్ చేసుకోవాలి. ఇక సూర్యనమస్కారాలు చేయటం కూడా మంచిది. దీని వల్ల విటమిన్-డి శరీరానికి అందుతుంది. ఒత్తిడి ఉండే మాత్రం కచ్చితంగా మెడిటేషన్ చేయటం మంచిది. దీని వల్ల మెంటల్లీ బ్యాలెన్స్ అవుతారు. ప్రశాంతత వస్తుంది. చలికాలంలో దగ్గులు, ఇతర సీజనల్ సమస్యలు ఎదురవుతాయి. అందుకే సూప్స్, గ్రీన్‌టీ లాంటివి వేడివేడిగా తీసుకోవాలి. ఏదైనా సరే తాజా ఆహారం తినటం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. యోగాకి అధిక సమయం కేటాయించడం, సోషల్ మూవింగ్ ఉండటం వల్ల ఉపశమనం పొందుతారు. చలికాలంలో శరీరం యాక్టివ్‌గా ఉండాలంటే ఫిట్‌నెస్ తప్పనిసరి. సరైన నిద్ర, తాజా ఆహారం తిన్నప్పుడే ఫిట్‌గా ఉంటారు.

# మరోసారి చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన ఇస్రో..





భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరోసారి చరిత్ర సృష్టించేందుకు రెడీ అయ్యింది. భానుడి రహస్యాలను ఛేదించేందుకు సిద్ధమైంది. గతంలో ఆదిత్య ఎల్-1 మిషన్‌ను చేపట్టిన ఇస్రో తాజాగా.. ప్రోబా-3 మిషన్ ప్రయోగించబోతున్నది. వివిధ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగంలో భాగస్వాములయ్యారు. మిషన్ ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంటుండగా.. శాటిలైట్‌ను నింగిలోకి ఇస్రో విజయవంతమైన రాకెట్ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ తీసుకెళ్లనున్నది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ప్రోబా-3 మిషన్‌ను డిసెంబర్ 4న ఏపీలోని శ్రీహరికోట స్పేస్‌పోర్ట్ నుంచి ప్రయోగించనున్నట్లు ఇస్రో వెల్లడించింది.

ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ప్రోబా-3ని ప్రయోగించబోతున్నారు. బుధవారం సాయంత్రం 4:08 గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనున్నది. మిషన్‌లో భాగంగా 550 కిలోల బరువున్న ఉపగ్రహాలను ప్రత్యేకమైన దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంచనున్నట్లు ఇస్రో పేర్కొంది. ఇది సంక్లిష్ట కక్ష్యలోకి ఖచ్చితత్వంతో ప్రయోగం నిర్వహించేందుకు విశ్వసనీయతను పీఎస్ఎల్‌వీ బలోపేతం చేస్తుందని పేర్కొంది. మిషన్‌లో భాగంగా యూరోపియన్ ఏజెన్సీ సూర్యుడి వాతావరణంలోని బయటి, అత్యంత వేడిపొర అయిన సోలార్ కరోనాను అధ్యయనం చేయనున్నది. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి.

తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించబోతున్నారు. ఈ రెండేళ్ల సుదీర్ఘ మిషన్ ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదాటితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# వీసా గొడవ లేదు.. పాస్ పోర్ట్ ఉంటే చాలు..



భారతీయులకు ప్రయాణాలు అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా సోమ్‌నాథ్ ఆలయం నుంచి మేఘాలయా దాకా ఏ పర్యాటక ప్రదేశం చూసినా కళకళలాడుతూనే ఉండటానికి కారణం భారతీయ టూరిస్టులే. కోవిడ్-19 తర్వాత యువతలో ట్రావెల్‌పై ఆసక్తి గణనీయంగా పెరిగింది. దేశీయంగానే గాక విదేశాలకూ వెళ్లేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవల విడుదల చేసిన ఓ నివేదిక ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రయాణాల కోసం భారతీయులు చేస్తున్న ఖర్చు రూ. 12,500 కోట్లు. ఇది ఏడాది మొత్తం అనుకునేరు! నెల రోజులకు మాత్రమే.. మీరు కూడా దేశీయంగా పలు ప్రదేశాలకు వెళ్లి ఏదైనా విదేశీ ప్రయాణం చేయాలని ఆసక్తిగా ఉన్నారా? అయితే అందుకు కజకిస్థాన్ బెస్ట్ ఆప్షన్. అదేంటి? ప్రపంచంలో విహారయాత్రలకు యూఎస్ఏ, యూకే, యూరప్ వంటి ఎన్నో ప్రదేశాలుండగా కజకిస్థానే ఎందుకు అంటారా? అయితే ఇది చదవాల్సిందే.

**వీసా లేదు గురూ.. :** యూఎస్ఏ, యూకే, యూరప్ వంటి దేశాలకు ఎక్కడికి వెళ్లాలన్నా వీసా కష్టాలు పడాల్సిందే. అదీగాక అక్కడి ఖర్చులకు జేబులు చిల్లులు పడాల్సిందే. కానీ కజకిస్థాన్‌కు వీసా తంటాలేమీ లేవు. భారత పాస్ పోర్టు ఉంటే చాలంతే. భారత ప్రయాణీకులకు 14 రోజుల వీసా ఫ్రీ పాలసీని కజకిస్థాన్ 2022లో ఆమోదించింది. దీని ప్రకారం.. 180 రోజులలో ఒక భారతీయుడు మూడు సార్లు 14 రోజులపాటు అక్కడ వీసా లేకుండా విహరించొచ్చు. అదీగాక ఇక్కడ ప్రయాణాలకు అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ.

# టమాటా క్యూటీ.. పుదీనా బ్యూటీ



టమాటాలో మన శరీరానికి మేలు చేసే గుణాలు చాలా ఉంటాయి. టమాటా రసాన్ని ముఖానికి అప్లయ్ చేస్తే.. జిడ్డు మాయమవుతుంది. దీనిని స్క్రబర్‌లా కూడా వాడొచ్చు. టమాటాని మిక్సీలోగానీ, బ్లెండర్‌లోగానీ వేసి గ్రైండ్ చేసి చర్మానికి బాగా పట్టించి.. 15 నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో కడిగేస్తే చర్మం నిగారిస్తుంది. పుదీనాలో చాలా ఔషధగుణాలు ఉంటాయి. ఇది చర్మానికి కొత్త నిగారింపునిస్తుంది. కొన్ని పుదీనా ఆకుల్ని తీసుకుని దానిని పేస్టులా చేసి అందులో ముల్తానీ మట్టి, తేనె, పెరుగు వేసి బాగా కలపాలి. దీనిని ముఖానికి అప్లయ్ చేసి ఆరిన తర్వాత కడిగేయాలి. తరచుగా ఇలా చేయడం వల్ల ముఖం కాంతిమంతంగా తయారవుతుంది.

# అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల గురించి 9 ఆశ్చర్యపరిచే నిజాలు



సరైన పత్రాలు లేకుండా అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిని స్వదేశాలకు పంపాలన్న నిర్ణయాన్ని డోనల్డ్ ట్రంప్ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోంది. భారత్ నుంచి అమెరికాలో అక్రమంగా ఉంటున్న 18వేల మందిని తాము గుర్తించినట్లు అమెరికా చెబుతోంది.అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయుల్ని, భారత దేశం వెనక్కి తీసుకుంటుందని గత వారం అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు.మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని అడ్డుకుంటామని అన్నారు."వీళ్లందరూ సాధారణ కుటుంబాలకు చెందిన పిల్లలు. గొప్ప జీవితం, సంపాదన లాంటివి వాళ్లను ఆకర్షించాయి" అని మోదీ వాషింగ్టన్‌లో చెప్పారు.భారతీయులు ఎంత మంది అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారు? వారు ఎలా వస్తున్నారు? ఏయే మార్గాల్లో వస్తున్నారు, ఏ ప్రాంతానికి చెందినవారు ఇలాంటి వివరాలతో జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీకి చెందిన దేవేష్ కపూర్, అబ్బీ బుడిమన్ ఒక నివేదిక రూపొందించారు.

**అక్రమంగా ఉంటున్న భారతీయులెందరు ?**

అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారి సంఖ్య ఆ దేశ జనాభాలో 3శాతం, విదేశీయుల్లో 22శాతంగా ఉన్నారు.అయితే వీరిలో భారత్ నుంచి ఎంత మంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదు. వివిధ రకాల గణాంక విధానాల వల్ల అంచనాలు ఏవీ ఒకదానికొకటి సరి తూగడం లేదు.2022 నాటికి అమెరికాలో 7 లక్షల మంది అక్రమ వలసదారులు ఉన్నారని, వారిలో మూడొంతుల మంది మెక్సికో, ఎల్ సాల్వడార్ నుంచి వచ్చిన వారని ప్యూ రీసర్చ్ సెంటర్, సెంటర్ ఫర్ మైగ్రేషన్ స్టడీస్ ఆఫ్ న్యూయార్క్ అంచనా వేశాయి.అయితే దీనికి విరుద్ధంగా, మైగ్రేషన్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఈ సంఖ్య 3 లక్షల 75వేలనీ, ఇందులో భారత్ ఐదో స్థానంలో ఉందని చెబుతోంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించిన ప్రభుత్వ అధికారిక అంచనాలు మరో విధంగా ఉన్నాయి. 2022 నాటికి అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులు 2 లక్షల 20వేల మంది అని వెల్లడించింది.అక్రమ వలసదారుల గురించి వివిధ సంస్థలు చెబుతున్న అంచనాల్లో భారీ తేడాలు చూస్తే, వీరిలో భారతీయుల సంఖ్య ఎంత అనే దానిపై అయోమయం మరింత పెరుగుతోంది.

**బాగా తగ్గిన సంఖ్య**

అమెరికాలోని అక్రమ వలసదారుల్ల భారతీయుల వాటా చాలా తక్కువ."ప్యూ, సీఎంఎస్ అంచనాలు కచ్చితమైతే, అక్రమ వలసదారుల్లోని ప్రతీ నలుగురిలో ఒక భారతీయుడు ఉన్నట్లు. అయితే మైగ్రేషన్ నమూనాలను చూస్తే ఇలా జరిగే అవకాశం లేదని దేవేష్ కపూర్, అబ్బీ బుడిమన్ అధ్యయనం చెబుతోంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ అంచనాల ప్రకారం 2016తో పోలిస్తే 2022లో భారతీయ అక్రమ వలసదారుల సంఖ్య 60 శాతం తగ్గిపోయింది. మొత్తం అక్రమ వలసదారుల సంఖ్య కూడా 2016లో ఉన్న 5లక్షల 60వేలతో పోలిస్తే 2022 నాటికి ఈ సంఖ్య 2 లక్షల 20వేలకు తగ్గింది.2016 నుంచి 2022 నాటికి భారతీయ అక్రమ వలసదారుల సంఖ్య ఇంత వేగంగా ఎలా తగ్గింది? డేటా దీనికి స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని దేవేష్ కపూర్ చెప్పారు.అయితే కొన్ని కోణాల నుంచి చూస్తే "అక్రమంగా అమెరికాలోకి వచ్చిన వారిలో కొందరు చట్టబద్ధంగా క్రమబద్ధీకరణ పొంది ఉండవచ్చు, లేదా కోవిడ్ సమయంలో ఎదురైన కష్టాలు తట్టుకోలేక తిరిగి వెళ్లిపోయి ఉండవచ్చు" లాంటి కొన్ని కారణాలు భారత అక్రమ వలసదారుల సంఖ్య తగ్గిందని చెప్పడానికి కాస్త లాజికల్‌గా కనిపిస్తున్నాయి.ఏదేమైనప్పటికీ, ఈ అంచనాలేవీ 2023లో అమెరికా సరిహద్దుల వద్ద భారతీయుల సంఖ్య పెరగడాన్ని ప్రతిబింబించడం లేదు. దీనర్థం ఏంటంటే ప్రస్తుతం అమెరికాలో భారతీయ అక్రమ వలసదారుల సంఖ్య వివిధ సంస్థలు చెబుతున్న దాని కంటే ఎక్కువగా ఉండవచ్చు.సరిహద్దుల్లో అరెస్టులు పెరుగుతున్నప్పటికీ, 2020- 2022 మధ్య అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించిన భారతీయుల సంఖ్య పెరగలేదని అమెరికా ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని దేవేష్ కుమార్ అధ్యయనంలో తేలింది.మెక్సికో, కెనడాతో అమెరికా సరిహద్దుల వద్ద అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించే వారిని అధికారులు నిలిపివేస్తున్నారు.వీసా గడువు పూర్తైన తర్వాత కూడా అమెరికాలోనే ఉంటున్న భారతీయుల సంఖ్య 2016లో 1.5 శాతంగా ఉంది. ఈ సంఖ్యలో ఎలాంటి మార్పు రాలేదు.2017లో 2600 మందిగా ఉన్న డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్‌హుడ్ అరైవల్స్ (డాకా) సంఖ్య 2024 నాటికి 1600కి తగ్గింది. చిన్న పిల్లలుగా అమెరికా వచ్చిన వారిని తిప్పి పంపకుండా డాకా కార్యక్రమం రక్షిస్తుంది.ఒక్క మాటలో చెప్పాలంటే పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న భారతీయుల సంఖ్య, వాటా పెరిగింది. 1990లో 0.8 శాతం ఉన్న భారతీయ అక్రమ వలసదారుల జనాభా 2015 నాటికి 3.9 శాతానికి చేరుకుంది. అయితే 2022లో అది 2 శాతానికి తగ్గింది.

**అమెరికా, భారత్, అక్రమ వలసదారులు, డిపోర్టేషన్, డోనల్డ్ ట్రంప్, మెక్సికో, పంజాబ్, గుజరాత్ఫొటో**

2010 నుంచి అమెరికా మెక్సికో సరిహద్దుతో పాటు మిగతా మార్గాల్లోనూ భారతీయులు అక్రమంగా అమెరికాలో ప్రవేశించడం పెరిగింది.కొత్త దారుల్లో పెరిగిన అక్రమ వలసలు అమెరికాకు రెండు వైపుల భూ సరిహద్దు ఉంది.అరిజోనా, కాలిఫోర్నియా, న్యూ మెక్సికో, టెక్సస్ రాష్ట్రాలకు దక్షిణం వైపున మెక్సికోతో సరిహద్దు ఉంది. మెక్సికో నుంచి అత్యధికంగా అక్రమంగా అమెరికాలోకి వస్తున్నారు. అమెరికాలోని 11 రాష్ట్రాలకు కెనడాతో సరిహద్దు ఉంది.2010కి ముందు రెండు సరిహద్దుల్లోనూ భారతీయులు అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన సందర్భాలు చాలా తక్కువ. అది ఎప్పుడూ వెయ్యి దాటలేదు.2010 నుంచి అమెరికా మెక్సికో సరిహద్దుతో పాటు మిగతా మార్గాల్లోనూ భారతీయులు అక్రమంగా అమెరికాలో ప్రవేశించడం పెరిగింది.2024 ఆర్థిక సంవత్సరంలో ఉత్తర సరిహద్దుల నుంచి అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించిన భారతీయుల సంఖ్య 36శాతం పెరిగింది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే అది 4శాతం



ఎక్కువ.భారతీయులు అక్రమ మార్గంలో అమెరికాలోకి ప్రవేశించేందుకు కెనడా దగ్గరిదారిగా మారింది. అమెరికాతో పోలిస్తే కెనడా వీసా త్వరగా లభిస్తోంది.2021 నుంచి కెనడా నుంచి అమెరికాలోకి ప్రవేశించేందుకు ప్రయత్నాలు చేసే వారి సంఖ్య పెరిగింది. 2023లో మెక్సికో సరిహద్దుల నుంచి అక్రమ వలసదారుల సంఖ్య పతాక స్థాయికి చేరుకుంది."2023 గణాంకాలు కేవలం భారతీయులకు మాత్రమే సంబంధించినవి కావు. బైడెన్ అధ్యక్షుడైన తర్వాత అమెరికాలోకి అక్రమ ప్రవేశాలు అన్ని దేశాల నుంచి పెరిగాయి. అందులో భాగంగానే భారతీయుల సంఖ్య కూడా పెరిగి ఉండవచ్చు" అని దేవేష్ కపూర్ బీబీసీతో చెప్పారు.

**అక్రమంగా అమెరికాలోకి వచ్చిన భారతీయులెక్కడ ఉంటున్నారు?**

అమెరికాలో భారతీయ వలసదారులు ఎక్కువగా కొన్ని రాష్ట్రాల్లో ఉంటున్నట్లు తాజా అధ్యయనం తేల్చింది. కాలిఫోర్నియాలో (1,12,000) టెక్సస్‌లో (61,000), న్యూజెర్సీలో(55,000), న్యూయార్క్‌లో(43,000), ఇల్లినోయిలో (31000) భారతీయులు ఉన్నారు. అనధికారిక భారతీయ వలసదారులు కూడా ఈ రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉన్నారు.మరి కొన్ని రాష్ట్రాలు, ఒహాయోలో 16శాతం, మిషిగన్‌లో 14శాతం, న్యూజెర్సీలో 12శాతం, పెన్సిల్వేనియాలో 11 శాతంగా ఉన్న అక్రమ వలసదారుల్లో భారతీయుల సంఖ్య కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో ఉంది.వీటితో పాటు టెన్నిసీ, ఇండియానా, జార్జియా, విస్కాన్సిన్, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో ఉన్న అక్రమ వలసదారుల్లో భారతీయులు 20శాతం మంది ఉన్నారు."దీన్ని మేము ఊహించాం. ఎందుకంటే తమ వారిలో కలిసిపోవడానికి, పని వెదుక్కోవడానికి ఇది తేలికైన మార్గం. ఉదాహరణకు ఒక గుజరాతీ అమెరికన్ మరో గుజరాతీకి పంజాబీ అమెరికన్ మరో పంజాబీకి సాయం చేస్తారు" అని కపూర్ చెప్పారు.

**ఆశ్రయం కోరుతున్న భారతీయులు ఎవరు?**

సరిహద్దుల్లో నిర్బంధించిన వారు, తాము స్వదేశానికి వెళితే తమ ప్రాణాలకు ముప్పు ఉందనే విషయాన్ని కోర్టుల్లో నిరూపించుకోగలిగితే, అలాంటి వారు అమెరికన్ కోర్టుల్లో ఆశ్రయం(అసైలమ్) కోరవచ్చు. డిపోర్టేషన్ భయంతో అమెరికాలో ఆశ్రయం కోరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది.భారత్ నుంచి ఎంతమంది అమెరికాలో అలాంటి ఆశ్రయం కోరుతున్నారనే దాని గురించి ప్రభుత్వం ఎలాంటి వివరాలు విడుదల చెయ్యలేదు. అయితే వారు మాట్లాడే భాష ఆధారంగా కోర్టు కేసుల ద్వారా కొన్ని వివరాలు అందుబాటులోకి వచ్చాయి.2001 నుంచి అమెరికాలో ఆశ్రయం కోరుకుంటున్న వారిలో పంజాబీలు ఎక్కువ మంది ఉన్నారు. పంజాబీల తర్వాత హిందీ(14శాతం), ఇంగ్లిష్ (8శాతం) గుజరాతీ(7శాతం) మాట్లాడేవారు ఉన్నారు.2001-2022 మధ్య పంజాబ్, హరియాణాల నుంచి అమెరికాలో ఆశ్రయం కోరుతూ దాఖలైన కేసుల సంఖ్య 66 శాతం.ఆశ్రయం దక్కించుకున్నవారిలోనూ పంజాబీలదే (63శాతం) సింహ భాగం. తర్వాతి స్థానాల్లో హిందీ(58శాతం)ఉన్నారు. దీనికి విరుద్ధంగా గుజరాతీల దరఖాస్తుల్లో పావు వంతు మాత్రమే ఆమోదం పొందాయి.

**వ్యవస్థతో ఆటలు , ఆశ్రయం కోరుతున్న కేసులెందుకు పెరుగుతున్నాయి?**

భారత్ నుంచి ఆశ్రయం కోరుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరిగిందని ఆర్గనైజేషన్ ఆఫ్ ఎకనమిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి.ఈ దరఖాస్తుల సంఖ్య కేవలం రెండేళ్లలో పదిరెట్లు పెరిగింది. అమెరికాలో ఆశ్రయం కోరినవారు 2021లో 5 వేలుగా కాగా, 2023లో 51వేలకు పెరిగారు.అమెరికాలో ఇంత భారీ స్థాయిలో అశ్రయం కోసం దరఖాస్తులు పెరగడం అనూహ్యంగా కనిపిస్తోంది. కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియాలోనూ ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. విదేశాల్లో ఆశ్రయం కోరుతున్న వారిలో భారతీయులు ఎక్కువ మంది ఉన్నారని అధ్యయనం తేల్చింది."విదేశాల్లో పౌరసత్వం లేదా వర్క్ పర్మిట్లు రావాలంటే చాలా కాలం పడుతుంది. ఆ ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతుంది. అందుకే ఆశ్రయం తీసుకునేందుకు ఇలాంటి ఆలోచనలు చేస్తున్నారు" అని కపూర్ చెప్పారు.పంజాబ్ నుంచి ఎక్కువమంది విదేశాల్లో ఆశ్రయం పొందేందుకు ప్రయత్నించడానికి దారి తీసిన పరిస్థితులు ఏంటనే దానిపై స్పష్టత లేదు.ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అసైలమ్ విధానంలో అవకాశాలు క్షీణిస్తున్నాయి.ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తొలి వారంలోనే అమెరికన్ సరిహద్దుల్లోని నిర్బంధ క్యాంపుల్లో ఉన్న వారికి అపాయింట్ మెంట్ ఇచ్చేందుకు, ఆశ్రయం కోరుతున్న వారి దరఖాస్తులు పరిశీలించేందుకు బైడెన్ ప్రభుత్వం ప్రారంభించిన యాప్‌ను తొలగించారు.ఈ యాప్‌ను తొలగించే నాటికి అందులో 3లక్షల అపాయింట్‌మెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

**అమెరికాలో ఆశ్రయం కోరేవారు భారత్ గురించి ఏం చెప్పారు?**

అమెరికాలో ఆశ్రయం కోరుతున్న వారిలో ఎక్కువ మంది సంపన్న రాష్ట్రాలైన పంజాబ్, గుజరాత్‌కు చెందినవారే. విదేశాల్లో స్థిరపడేందుకు అవసరమైన ఖర్చును భరించే సామర్థ్యం వారికి ఉంది.భారతదేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముస్లింలు, వెనుకబడిన వర్గాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు చెందినవారు, కశ్మీర్‌కు చెందిన వారు చాలా అరుదుగా విదేశాల్లో ఆశ్రయం కోసం ప్రయత్నిస్తున్నారని అధ్యయనం వెల్లడించింది.దీనిని బట్టి తెలుస్తోంది ఏంటంటే, విదేశాల్లో ఆశ్రయం కోరుతున్న వారిలో ఎక్కువ మంది డబ్బున్నవారే, అంతే తప్ప దేశంలోని పేద ప్రాంతాలు, సంఘర్షణ ఉన్న ప్రాంతాలకు చెందిన వారు కాదు.లాటిన్ అమెరికా లేదా కెనడాలోకి నకిలీ విద్యార్థులుగా ప్రవేశించి, అక్కడ నుంచి అనేక కష్టాలు పడుతూ అమెరికాలో అడుగు పెట్టేందుకు అక్రమ మార్గంలో ప్రయత్నిస్తున్న వారు పెడుతున్న ఖర్చు భారతదేశ తలసరి ఆదాయం కంటే 30 నుంచి 100 రెట్లు ఎక్కువ. ఈ ఖర్చుల కోసం వారు తమ ఆస్తుల్ని అమ్మేస్తున్నారని అధ్యయనం తెలిపింది.అమెరికాకు అక్రమంగా వెళుతున్న వారిలో సింహ భాగం పంజాబ్, గుజరాత్ వారు ఎక్కువ. ఈ రెండు రాష్ట్రాలు సంపన్నమైనవే. ఇక్కడ భూముల విలువ, ఆ భూముల్లో పండే



పంటల కంటే ఎన్నో రెట్లు ఎక్కువ."చట్ట విరుద్ధంగా మనుషుల్ని విదేశాలకు పంపించేందుకు కూడా చాలాఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది" అని అధ్యయనం తెలిపింది.

**భారతీయుల్ని వలసలకు ప్రోత్సహిస్తున్నదేమిటి?**

"విదేశాల్లో ఆశ్రయం కోసం దరఖాస్తులు పెరగడం భారతదేశంలో ప్రజాస్వామ్య తిరోగమనానికి ముడిపడినట్లు అనిపించవచ్చు" అని రచయితలు చెబుతున్నారు.పంజాబ్, గుజరాత్ నుంచి అనేక ఏళ్లుగా విదేశాలకు వలసలు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల నుంచి అమెరికాకే కాకుండా కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియాలకు వెళుతున్నారు.దీనివల్ల భారతదేశం 2023లో 120 బిలియన్ డాలర్ల విదేశీ మారకాన్ని అందుకుంది. మెరుగైన జీవితం, పేదరికం నుంచి బయటపడాలనే తపన, విదేశాల్లో సంపాదనకు మెరుగైన అవకాశాలు లాంటి అంశాలు వలసలకు ప్రోత్సాహన్ని అందిస్తున్నాయని అధ్యయనంలో తేలింది.దీంతో ఈ డిమాండ్‌ను సొమ్ము చేసుకోవడానికి సమాంతరంగా ఏజంట్లు, బ్రోకర్లు పుట్టుకొచ్చారు.అయితే ఈ అధ్యయనాన్ని మరో కోణంలో చూడాలని భారత ప్రభుత్వం చెబుతోంది. "అక్రమ మార్గంలో విదేశాలకు వెళ్లే వారి విషయంలో వారు అక్కడకు వెళ్లడానికి తమ దేశంలో చాలా ఎక్కువ ఖర్చు చేసి నష్టపోతున్నారు" అని భారత ప్రభుత్వం అంటోంది.

**ఎంతమంది భారతీయుల్ని తిప్పి పంపారు?**

భారత విదేశాంగ శాఖ లెక్కల ప్రకారం 2009 -2024 మధ్య 16వేల మంది భారతీయుల్ని అమెరికా వెనక్కి పంపింది.ఒబామా కాలంలో ఏడాదికి సగటున 750 మంది, ట్రంప్ తొలి పాలనా కాలంలో ఏడాదికి సగటున 1550 మంది, బైడెన్ పాలనా కాలంలో ఏడాదికి సగటున 900 మంది భారతీయుల్ని స్వదేశానికి పంపించారు.2023, 2024లో భారతీయ అక్రమ వలసదారుల్ని తిప్పి పంపడం పెరిగింది. అయితే అత్యధిక సంఖ్య అంటే 2020లోనే. ఆ ఏడాది 2300 మంది భారతీయుల్ని అమెరికా వెనక్కి పంపించింది.

# రన్‌వే మీద ల్యాండవుతూ వెల్లకిలా పడిపోయిన విమానం



కెనడాలోని టొరంటో పియర్సన్ ఎయిర్‌పోర్టులో ల్యాండవుతూ విమానం వెల్లకిలా పడిన ప్రమాదం నుంచి ప్రయాణికులు, సిబ్బంది అందరూ క్షేమంగా బయటపడ్డారని ఎయిర్‌పోర్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ చెప్పారు."అందరూ క్షేమంగా ఉన్నారు. చిన్నచిన్న గాయాలయ్యాయి. ప్రమాదం నుంచి అందరూ బయటపడడం సంతోషం కలిగించింది" అని గ్రేటర్ టొరంటో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీకి చెందిన డెబోరాహ్ ఫ్లింట్ అన్నారు.ప్రమాదంలో ఒక చిన్నారి సహా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని ఎమర్జెన్సీ సర్వీసు తెలిపింది. సోషల్ మీడియాలో ఈ ఘటనకు సంబంధించిన ఇమేజ్‌లు షేర్ అయ్యాయి. మంచుతో కప్పి ఉన్న రన్ వే మీద విమానం పల్టీ కొట్టి పడిపోయింది. విమానం రెండు రెక్కల్లో ఒకటి ఆ ఫోటోల్లో కనిపించడం లేదు.మిన్నియాపోలిస్ నుంచి వస్తున్న డెల్టా ఎయిర్ లైన్స్ విమానం ప్రమాదానికి గురయిందని టొరంటోలోని పియర్సన్ ఎయిర్‌పోర్టు తెలిపింది. విమానంలో 76మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారని చెప్పారు.

**ఓ చిన్నారి సహా ముగ్గురికి తీవ్ర గాయాలు**

18మందిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మూడు ఎయిర్ అంబులెన్స్ హెలికాప్టర్లను, రెండు అంబులెన్సులను ప్రమాదస్థలికి తరలించామని ఒంటారియో ఎయిర్ అంబులెన్స్ సర్వీసు తెలిపింది.గాయపడ్డవారిలో ఓ చిన్నారి, 40 ఏళ్ల మహిళ, 60ఏళ్ల వ్యక్తి ఉన్నారని తెలిపింది.అత్యవసర సిబ్బంది స్పందించిన తీరుపై టొరంటో పియర్సన్ ఎయిర్‌పోర్టు సీఈవో ఫ్లింట్ ప్రశంసలు కురిపించారు. ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటానికి వారే కారణమని ఆయనన్నారు.విమానంలోని ప్రయాణికుల్లో 22 మంది కెనడియన్లని, మిగిలినవారిలో వివిధ దేశాలకు చెందినవారున్నారని ఫ్లింట్ చెప్పారు.

**ప్రమాదానికి మంచే కారణమా?**

ప్రమాదం జరిగిన వెంటనే టొరంటో పియర్సన్ ఎయిర్ పోర్టు మూసివేశామని, కాసేపటి తర్వాత 3.30గంటల సమయంలో రాకపోకలు యథావిధిగా మొదలయ్యాయని ఎయిర్ పోర్టు తెలిపింది.ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపేందుకు ఓ బృందాన్ని ఏర్పాటుచేశామని ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు ఆఫ్ కెనడా (టీఎస్‌బీ)తెలిపింది.దర్యాప్తు కోసం రెండు రన్‌వేలు చాలా రోజులపాటు మూసి ఉంచుతామని, విమానాల రాకపోకలు కాస్త ఆలస్యమవుతాయని చెప్పింది.రన్ వే పొడిగా ఉందని, ఎదురుగాలి వీచిన పరిస్థితులు లేవని టొరంటో పియర్సన్ ఫైర్ చీఫ్ టాడ్ అయిట్‌కెన్ చెప్పారు. దర్యాప్తులో అన్నివిషయాలు తెలుస్తాయన్నారు.అయితే ప్రమాదం సమయంలో గంటకు 64 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నట్టు మొదట వార్తలొచ్చాయి.బోల్తా పడిన విమానం నుంచి ప్రజలు బయటకు వస్తుండడం, అగ్నిమాపక సిబ్బంది సహాయకచర్యలు చేపట్టడం సోషల్ మీడియాలో షేర్ అయిన ఫుటేజ్‌లో కనిపించింది."మేం టొరంటోలో ఉన్నాం. ఇప్పుడే ల్యాండ్ అయ్యాం. మా విమానం ప్రమాదానికి గురయింది. ఓ పక్కకు ఒరిగిపోయింది" అని ఆ విమానం నుంచి బయటకు వస్తూ వీడియో తీస్తున్న ఓ వ్యక్తి చెప్పారు.విమానం లోపలినుంచి ప్రయాణికులు బయటకు రావడానికి ఎయిర్ పోర్టు సిబ్బంది సహకరిస్తుండడం, మరికొందరు విమానం ప్రవేశద్వారం దగ్గరనుంచి పరుగులు తీస్తుండడం కూడా వీడియోలో కనిపించింది. "చాలామంది క్షేమంగా ఉన్నారు. మేమందరం దిగుతున్నాం. అక్కడ కొంచెం పొగవస్తోంది" అని వీడియోలో ఒక వ్యక్తి చెబుతున్నారు.ఎయిర్ పోర్టు, స్థానిక అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మాట్లాడారని, అవసరమైన సాయం చేస్తారని ఒంటారియో ప్రీమియర్ డాగ్ ఫోర్డ్ చెప్పారు.



**విమానం ప్రమాదానికి గురయిన వెంటనే వేగంగా స్పందించిన సహాయక సిబ్బంది**

ప్రమాదం తర్వాత ఎయిర్‌పోర్టు ఎరైవల్, డిపార్చర్ బోర్డులపై విమానాల ఆలస్యం, రద్దుకు సంబంధించిన సమాచారం కనిపించింది.విమానాలు రద్దవడంతో తాము టొరంటోలో చిక్కుకుపోయాయని కొందరు ప్రయాణికులు బీబీసీతో చెప్పారు."కస్టమ్స్ నుంచి సెక్యూరిటీ దాకా వారు అందరినీ అక్కడినుంచి వెళ్లిపొమ్మన్నారు. దీంతో డిపార్చర్స్ హాల్ జనంతో నిండిపోయింది" అని జేమ్స్ చెప్పారు.ప్రమాదానికి గురయిన విమానాన్ని వాళ్లు ఎక్కవలసిఉంది. అది క్యాన్సిల్ అయింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేక వారి ప్రయాణాలను రీ షెడ్యూల్ చేసుకున్న తర్వాత ఇలా ఆలస్యం కావడం ఇది మూడోసారి.టొరంటో పియర్సన్ ఎయిర్‌పోర్టును కొన్నిరోజులుగా వాతావరణం ఇబ్బందిపెడుతోంది. ఒంటారియోలో మంచు విపరీతంగా కురుస్తోంది. గడ్డ కట్టే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.బుధవారం, ఆదివారం రెండు మంచు తుపానులు సంభవించాయి. 30 నుంచి 50సెంటీమీటర్ల మేర



మంచుకురిసింది.విమానం ప్రమాదం జరిగే సమయంలో కొద్దిపాటి మంచు కురుస్తోందని బీబీసీ అమెరికా పార్టనర్ సీబీఎస్ తెలిపింది.ఎయిర్‌పోర్టు దగ్గర గడ్డకట్టే ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, భారీ గాలులు వీస్తాయని సోమవారం ఉదయం వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.వారాంతంలో మంచుతుపాను ముంచెత్తడంతో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనావేశారు. మంచుతుపాను తర్వాత 22సెంటీమీటర్ల మంచు తొలగించారు.గడచిన నెలరోజుల్లో ఉత్తర అమెరికాలో ఇది నాలుగో విమాన ప్రమాదం. ఇటీవల వాషింగ్టన్ డీసీలోని రోనాల్డ్ రీగన్ ఎయిర్ పోర్టు దగ్గర ప్యాసింజర్ విమానాన్ని మిలిటరీ హెలికాప్టర్ ఢీకొట్టిన ప్రమాదంలో 67మంది చనిపోయారు.

## అమెరికా నుంచి భారతీయ అక్రమ వలసదారులతో వస్తున్న విమానాలు పంజాబ్‌లోనే దించడంపై విమర్శలు ఎందుకు?




అమెరికాలో అక్రమ వలసదారులతో భారత్‌కు వస్తున్న విమానం ల్యాండింగ్ ప్రాంతంపై వివాదం రాజుకుంది. పంజాబ్ పరువు తీయాలనే అమృత్‌సర్ విమానాశ్రయంలో విమానం దింపుతున్నారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపిస్తున్నారు. అమెరికాలో 'చట్టవిరుద్ధంగా' నివసిస్తున్న 104 మంది భారతీయులను ఆ దేశం ఇటీవలె వెనక్కు పంపించింది. ఇందులో గుజరాత్, హరియాణా, పంజాబ్‌లకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు.అమెరికా సైనిక విమానం ఫిబ్రవరి 5న అమృత్‌సర్‌లోని శ్రీ గురు రాందాస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వీరందరిని దింపింది.అయితే, ఫిబ్రవరి 15 రాత్రి పొద్దుపోయాక అమృత్‌సర్‌లోని ఎయిర్ పోర్టుకు చేరుకున్న విమానాన్ని పంజాబ్‌లోనే ల్యాండింగ్ కేటాయించామని అంతకు ముందే ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది. దీంతో పంజాబ్ ప్రభుత్వం అంతకుముందు రోజు సాయంత్రం విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసింది.అమెరికా నుంచి రెండో విమానం ఫిబ్రవరి 15న భారత్‌కు రాబోతున్నట్లు తమకు సమాచారం ఉందని పంజాబ్ ఎన్నారై వ్యవహారాల మంత్రి కుల్దీప్ సింగ్ ధాలివాల్ ప్రకటించారు.విమానంలో మొత్తం 119 మంది భారతీయులుండగా అందులో 67 మంది పంజాబ్‌కు చెందిన వారున్నారని ఆయన తెలిపారు.అయితే, ఈ విమానం అమృత్‌సర్‌లోనే దిగుతోందన్న వార్త వచ్చినప్పటి నుంచి అది వివాదంగా మారింది. కేంద్రం ప్రభుత్వంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విమర్శలు చేశారు.

**వివాదం ఏమిటి?**

విమానం రూట్‌ను మార్చి పంజాబ్‌లో కాకుండా వేరే చోట ల్యాండ్ చేయాలని భారత హోం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలను కోరినట్లు ముఖ్యమంత్రి భగవంత్ మాన్ అన్నారు.119 మందిలో 67 మంది పంజాబ్‌కు చెందిన వారని ఇప్పుడు చెబుతున్నారని, అందుకే అమృత్‌సర్‌లో విమానం ల్యాండ్ అవుతుందని బదులిచ్చారని భగవంత్ మాన్ చెప్పారు.అయితే, మొదటి బ్యాచ్‌లో 33 మంది గుజరాత్ వారున్నారని, అలాంటప్పుడు అహ్మదాబాద్‌లో ఎందుకు ల్యాండ్ కాలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు."విమానంలో ముగ్గురు హరియాణాకు చెందినవారున్నారు, అలాంటప్పుడు అంబాలాలో ఎందుకు దిగడంలేదు. ఫ్రాన్స్ నుంచి రాఫెల్ రాగానే అంబాలాలో దింపుతారు. మేం చిన్న పిల్లలం అనుకుంటున్నారా?" అని భగవంత్ మాన్ అన్నారు."వారు అమృత్‌సర్‌లో మొదటి విమానాన్ని ల్యాండ్ చేశారు. దీనికి ప్రాతిపదిక ఏమిటో నాకు తెలియదు" అని సీఎం అన్నారు."రెండో విమానం అమృత్‌సర్‌లో ఎందుకు ల్యాండ్ అవుతుంది? ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రమాణం ఏమిటి? విదేశాంగ శాఖ దీనిపై వివరణ ఇవ్వాలి. పంజాబ్ పరువు తీసేందుకు బీజేపీ చేస్తున్న కుట్ర ఇది. ప్రతీసారి అలాగే జరుగుతోంది. పంజాబ్, పంజాబీలను అప్రతిష్ట పాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోంది" అని భగవంత్ మాన్ అంతకు ముందు ఆరోపించారు."అమెరికా తమ చట్టం ప్రకారం బహిష్కరించింది. అయితే మన పౌరులకు గౌరవం ఇవ్వడం మా కర్తవ్యం" అని భగవంత్ మాన్ అన్నారు.అమెరికా విమానం వచ్చే సమయంలో అమృత్‌సర్ విమానాశ్రయంలోనే ఉంటానని సీఎం చెప్పారు. కానీ, రాత్రి ఆయన విమానాశ్రయానికి ఆయన రాలేదు.భారతీయుల చేతులకు, కాళ్లకు సంకెళ్లు వేసి వెనక్కి పంపినట్లు స్పష్టంగా కనిపించే వీడియోను యునైటెడ్ స్టేట్స్ బోర్డర్ పెట్రోల్ పోస్ట్ చేసింది.

**అమెరికాలో మోదీ ఏం చెప్పారు?**

అమెరికా పర్యటనలో ఉన్న నరేంద్ర మోదీ ఆ దేశ అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్‌తో వైట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్త విలేఖరుల సమావేశం నిర్వహించారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న భారతీయులను తిరిగి పంపించడంపై మోదీ స్పందించారు.అక్రమ వలసదారుల విషయంలో ఇరువురి అభిప్రాయాలు ఒకేలా ఉన్నాయని, ఎవరైనా భారతీయులు అక్రమంగా అమెరికాలో నివసిస్తున్నట్లు నిర్ధరణ అయితే, వారిని తిరిగి భారత్‌కు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ అన్నారు.కొందరిని మానవ అక్రమ రవాణాదారులు తీసుకెళ్తున్నారని, అమెరికాకు తీసుకు వెళ్లారనే విషయం కూడా వారికి తెలియదని చెప్పారు మోదీ."వీరు చాలా సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలు. వారు పెద్ద కలలు కంటారు. వారికి అక్రమ రవాణాదారులు పెద్ద వాగ్దానాలు చేస్తారు" అని ప్రధాని అన్నారు.అలాంటి యువతను కాపాడేందుకు మానవ అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందన్నారు మోదీ.

# పెట్రోలియం ధరల్లో హెచ్చుతగ్గులు



మూడో నెలా ఎగుమతులు డౌన్

జనవరిలో 2.38 శాతం క్షీణత

36.43 బిలియన్ డాలర్లకు పరిమితం

23 బిలియన్ డాలర్లకు పెరిగిన వాణిజ్య లోటు

గ్లోబల్ అనిశ్చితులు కారణం

అంతర్జాతీయంగా అనిశ్చితి, పెట్రోలియం ధరల్లో తీవ్ర ఒడిదుడుకులతో వరుసగా మూడో నెలా భారత ఎగుమతులు క్షీణించాయి. జనవరిలో 2.38 శాతం తగ్గి 36.43 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. మరోవైపు, దిగుమతులు 10 శాతం పెరిగి 59.42 బిలియన్ డాలర్లకు చేరడంతో వాణిజ్య లోటు సుమారు 23 బిలియన్ డాలర్లుగా నమోదైంది. కేంద్ర వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్%-%జనవరి మధ్య కాలంలో ఎగుమతులు 1.39 శాతం పెరిగి 358.91 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 7.43 శాతం పెరిగి 601.9 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటు 242.99 కోట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ ఇటు ఉత్పత్తులు, అటు సర్వీసుల ఎగుమతుల్లో భారత్ మెరుగ్గానే ఉంటోందని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బరత్‌వాల్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఫార్మా, బియ్యం, రత్నాభరణాల్లాంటి రంగాలు జనవరిలో మెరుగైన వృద్ధి రేటు సాధించినట్లు వివరించారు. 2024-25లో భారత్ ఎగుమతులు 800 బిలియన్ డాలర్ల స్థాయిని దాటగలవని ధీమా వ్యక్తం చేశారు. 2023%-%24లో ఇవి 778 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

పసిడి దిగుమతులు 41 శాతం అప్..

దేశీయంగా డిమాండ్ నెలకొనడంతో జనవరిలో బంగారం దిగుమతులు 41% పెరిగి 2.68 బిలియన్ డాలర్లకు చేరాయి. గత జనవరిలో వీటి విలువ 1.9 బిలియన్ డాలర్లు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్%-%జనవరి మధ్య కాలంలో పసిడి దిగుమతులు 32 శాతం పెరిగి 37.85 బిలియన్ డాలర్ల నుంచి ఏకంగా 50 బిలియన్ డాలర్లకు చేరాయి. సురక్షిత సాధనంగా బంగారంపై నమ్మకం, అంతర్జాతీయంగా అనిశ్చితుల వల్ల ఇన్వెస్టర్లు డైవర్సిఫికేషన్‌కి ప్రాధాన్యం ఇస్తుండటం, బ్యాంకుల నుంచి డిమాండ్ పెరగడం, కస్టమ్స్ సుంకాల తగ్గింపు మొదలైన అంశాలు పసిడి దిగుమతులు పెరగడానికి కారణమయ్యాయి.

జనవరిలో క్రూడాయిల్ దిగుమతులు 16.56 బిలియన్ డాలర్ల నుంచి 13.43 బిలియన్ డాలర్లకు తగ్గాయి. రత్నాభరణాల ఎగుమతులు 16 శాతం పెరిగి 3 బిలియన్ డాలర్లకు చేరగా, వెండి దిగుమతులు 83% పెరిగి 883 మిలియన్ డాలర్లకు చేరాయి. జనవరిలో సర్వీసుల ఎగుమతుల విలువ 31.01 బిలియన్ డాలర్ల నుంచి 38.55 బిలియన్ డాలర్లకు పెరిగాయి. సర్వీసుల దిగుమతులు 14.84 బిలియన్ డాలర్ల నుంచి 18.22 బిలియన్ డాలర్లకు పెరిగాయి. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 59 శాతం క్షీణించి 3.56 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కమోడిటీలు, మెటల్ ధరల్లో హెచ్చుతగ్గులతో పాటు టారిఫ్ యుద్ధాలు తదితర అంశాల కారణంగా ఎగుమతులపై ప్రభావం పడినట్లు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈవో) ప్రెసిడెంట్ అశ్వని కుమార్ తెలిపారు. అయితే, వాణిజ్య లోటు, దిగుమతులు పెరగడమనేది దేశీ పరిశ్రమపై ప్రతికూల ప్రభావం చూపవచ్చనే ఆందోళన నెలకొందని వివరించారు. వాణిజ్య శాఖ గణాంకాల ప్రకారం జనవరిలో కీలక వాణిజ్య భాగస్వామి అమెరికాకు ఎగుమతులు 39 శాతం పెరిగి 8.44 బిలియన్ డాలర్లకు చేరగా, దిగుమతులు 33 శాతం పెరిగి 3.57 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్%-%జనవరి మధ్య కాలంలో ఎగుమతులు సుమారు 9 శాతం వృద్ధి చెంది 68.46 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023%-%24లో భారత్‌కి అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిల్చింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 119.71 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో 77.51 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు ఉండగా, 42.19 బిలియన్ డాలర్ల దిగుమతులు నమోదయ్యాయి. అమెరికాతో భారత్‌కి 35.31 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు నమోదైంది. ఇరు దేశాలు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్న సంగతి తెలిసిందే.

## అడ్వైజర్లు, అనలిస్టులు అన్ని వివరాలు ఇవ్వాల్సిందే



పెట్టుబడి సలహాదారులు (ఐఏలు), పరిశోధన విశ్లేషకులు (ఆర్‌ఏలు) తమ సేవలకు సంబంధించి అన్ని నియమాలు, షరతులను ముందుగానే క్లయింట్లకు వెల్లడించాలని సెబీ ఆదేశించింది. సెబీతో సంప్రదింపుల అనంతరం పరిశ్రమకు చెందిన రీసెర్చ్ అనలిస్ట్ అడ్మినిస్ట్రేషన్ అండ్ సూపర్‌వైజరీ బాడీ (ఆర్‌ఏఏఎస్‌బీ) లేదా ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ అడ్మినిస్ట్రేషన్ అండ్ సూపర్‌వైజరీ బాడీ (ఐఏఏఎస్‌బీ) అత్యంత ముఖ్యమైన నిబంధనలు, షరతులను (ఎంఐటీసీ) ఖరారు చేయాల్సి ఉంటుందని సెబీ తన సర్క్యులర్‌లో పేర్కొంది. ఆర్‌ఏలు జూన్ 30 నాటికి ఎంఐటీసీని ప్రస్తుత క్లయింట్లకు ఈ మెయిల్ లేదా మరో విధానంలో వెల్లడించాలని ఆదేశించింది. కొత్త క్లయింట్లతో ఈ మేరకు ఒప్పందంపై సంతకాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. బ్యాంక్ బదిలీ లేదా యూపీఐ ద్వారా స్వీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. 'స్థిర విధానంలో ప్రస్తుతం ఒక క్లయింట్ కుటుంబానికి వార్షిక ఫీజు పరిమితి రూ.1,51,000. ఆస్తుల విలువలో అయితే ఏటా 2.5 శాతం మించకూడదు' అని సెబీ పేర్కొంది.

**పెనాల్టీలు వేయాల్సింది టెల్కోలపై కాదు: సీఓఏఐ**

స్పామ్ కాల్స్, మెసేజ్‌లను కట్టడి చేయడానికి టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ కొత్త నిబంధనలతో టెల్కోలకు పెనాల్టీలు గణనీయంగా పెరిగాయని సెల్యులర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ఓటీటీ కమ్యూనికేషన్ సర్వీసెస్‌కు ఎటువంటి నియంత్రణ లేకపోవడం వల్ల స్పామ్ సంఖ్య పెరుగుతోందని వెల్లడించింది. 'టెలికం ఆపరేటర్లు స్పామ్ కాల్స్, మెసేజ్‌లను అరికట్టడానికి పుష్కలంగా చర్యలు తీసుకున్నాయి. అయాచిత కమ్యూనికేషన్ల పరిమాణంలో గణనీయ పెరుగుదల, అలాగే న్యాయబద్ధ వాణిజ్య కమ్యూనికేషన్ అంతా ఓటీటీ కమ్యూనికేషన్ యాప్‌లకు మారింది. ఇది దేశంలో ఆర్థిక నేరాల పెరుగుదలకు దారితీసింది. టెలికం సర్వీస్ ప్రొవైడర్లపై పెనాల్టీలు ఏ ప్రయోజనాన్ని అందించవు. అవసరమైతే టెలిమార్కెటర్ డెలివరీ కంపెనీలు లేదా వాణిజ్య సమాచార ప్రసారాల వాస్తవ రూపకర్తలు, లబ్ధిదారులైన ప్రధాన సంస్థలపై ఈ పెనాల్టీలు వేయాలి' అని సీఓఏఐ డైరెక్టర్ జనరల్ ఎస్.పి.కొచ్చర్ అన్నారు.

## రూ.250కే జన్‌నివేష్ సిప్


ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ఆవిష్కరణ

యోనోతోపాటు ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లపై లభ్యం




తక్కువ మొత్తంతో మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడికి ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ పరిష్కారం కొనుగొంది. జన్‌నివేష్ సిప్ పేరుతో రూ.250 నుంచి పెట్టుబడికి వీలు కల్పిస్తున్నట్టు ప్రకటించింది. సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ దీన్ని ప్రారంభించారు. రూ.250 సిప్ తనకు అత్యంత ఇష్టమైన స్వప్నాల్లో ఒకటని బుచ్ పేర్కొన్నారు. ఈ తరహా అతి స్వల్ప పెట్టుబడుల ఉత్పత్తులు లక్షలాది మందికి సంపద సృష్టిలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. 'భారత్ వృద్ధి చెందే క్రమంలో సంపద సృష్టి జరుగుతుంది. చిన్న మొత్తాల రూపంలో అయినా ప్రతి ఒక్కరికీ అందాలి. జన్‌నివేష్ అంటే నా దృష్టిలో అర్థం ఇదే' అని మాధవి పేర్కొన్నారు. గతంలో బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థలు రూ.100, రూ.500 సిప్‌లు ప్రవేశపెట్టినప్పటికీ అధిక నిర్వహణ వ్యయాల కారణంగా వాటికి కొనసాగించలేకపోయినట్టు చెప్పారు. సూక్ష్మ సిప్‌లు ఆర్థికంగా లాభసాటి కావాలంటే, రెండేళ్లలోపే వాటికి సంబంధించి లాభం%-%నష్టంలేని స్థితి(స్టేబుల్‌గా ఉండేలా)ని సాధించేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. 'డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల సాయంతో రూ.250 సిప్ ద్వారా మొదటిసారి ఇన్వెస్టర్లు, అసంఘటిత రంగంలోని చిన్న మొత్తాల పొదుపరులను ఆకర్షించగలం' అని ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈవో నందకిషోర్ ప్రకటించారు. అందరికీ ఆర్థిక సేవలను మరింత సమర్థవంతంగా చేరువ చేసే దిశగా తాము ఉత్పత్తుల అభివృద్ధి, ప్రక్రియలు, టెక్నాలజీలపై దృష్టి సారిస్తామని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. యోనో యాప్‌తోపాటు పేటీఎం, జెరోదా, గ్రోవ్ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రతీ యూజర్ జన్‌నివేష్ సిప్‌ను పొందొచ్చని ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ప్రకటించింది.

## పరుగు ఆపని పసిడి! తులం ఎంతంటే



ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరుగుతున్న బంగారం ధర త్వరలో తులం రూ.ఒక లక్షకు చేరుతుందని కొందరు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో మంగళవారం రోజున గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.79,700 (22 క్యారెట్స్), రూ.86,950 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. సోమవారం ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.300, రూ.330 పెరిగింది. చెన్నైలో మంగళవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.300, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.330 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.79,700 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.86,950 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.300 పెరిగి రూ.79,850కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.330 పెరిగి రూ.87,100 వద్దకు చేరింది.

**వెండి ధరలు**

బంగారం ధరలు పెరుగుతున్నా వెండి ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. మంగళవారం వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. కేజీ వెండి రేటు రూ.1,08,000 వద్ద ఉంది.

## నష్టాల్లో కదలాడుతున్న స్టాక్‌మార్కెట్ సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:21 సమయానికి నిఫ్టీ 42 పాయింట్లు నష్టపోయి 22, 918కు చేరింది. సెన్సెక్స్ 83 పాయింట్లు దిగజారి 75,919 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 106.92 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 75.45 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.51 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాలతో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.01 శాతం నష్టపోయింది. నాస్‌డాక్ 0.41 శాతం పెరిగింది. ఎడాపెడా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలతో ఆందోళన చెందుతున్న మదుపరులకు కాస్త ఊరటనిచ్చే ప్రయత్నం చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పెట్టుబడులపై మంచి రాబడులను అందించే పటిష్ట స్థితిలో భారత ఎకానమీ ఉండటంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగుతున్నారని ఆమె చెప్పారు. 'ఎఫ్ఐఐలు తమకు అనువైనప్పుడు లేదా లాభాలను స్వీకరించే అవకాశం ఉన్నప్పుడు వైదొలుగుతూ ఉంటారు. భారత ఎకానమీలో నేడు పెట్టుబడులపై మంచి రాబడులు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. దానికి తగ్గట్లే లాభాల స్వీకరణ కూడా జరుగుతోంది' అని తెలిపారు. ఎఫ్ఐఐలు గతేడాది అక్టోబర్ నుంచి రూ.1.56 లక్షల కోట్ల మేర స్టాక్స్ అమ్మగా.. ఇందులో ఏకంగా రూ.లక్ష కోట్ల స్టాక్స్ విక్రయాలు ఈ ఏడాది స్వల్ప కాలంలోనే నమోదవడం తెలిసిందే.

## రూ.80 వేలు ఇన్వెస్ట్ చేస్తే రూ.1.15 లక్షలు గ్యారెంటీ !




పోస్టాఫీస్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ) పథకాన్ని సురక్షితమైన, గ్యారెంటీ రాబడిని కోరుకునే వ్యక్తులు మంచి పెట్టుబడి ఎంపికగా చూస్తారు. ప్రభుత్వ పథకం కావడంతో రిస్క్ తక్కువగా ఉంటుందనే భావనే ఇందుకు కారణం. అయితే ఈ స్కీమ్‌లో ఎంత పెట్టుబడి పెడితే ఎంత మొత్తం సమకూరుతుందో చాలామందికి సరైన అవగాహన ఉండదు. దానికి సంబంధించిన విషయాలు తెలుసుకోవడంతోపాటు ఈ పథకం కీలక అంశాలను కింద చూద్దాం.

**పోస్టాఫీస్ ఎన్ఎస్‌సీ పథకం**

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ) అనేది భారతీయ తపాలా కార్యాలయం అందించే స్థిర ఆదాయ పెట్టుబడి పథకం. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద స్థిరమైన రాబడులు, పన్ను ప్రయోజనాల హామీతో చిన్న, మధ్యతరహా పెట్టుబడిదారులను పొదుపు చేయడానికి ప్రోత్సహించడానికి దీన్ని రూపొందించారు.

కీలక ఫీచర్లు..

రిస్క్‌లేని పెట్టుబడి: భారత ప్రభుత్వ మద్దతు ఉండడంతో ఎన్ఎస్‌సీను సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తున్నారు.

ఫిక్స్‌డ్ వడ్డీ రేటు: వడ్డీ రేటును ఏటా ఫిక్స్ చేసి కాంపౌండ్ చేస్తారు. 2024 మొదటి త్రైమాసిక కాలం నాటికి వడ్డీ రేటు ఏడాదికి 7.7 శాతంగా ఉంది.

పన్ను ప్రయోజనాలు: రూ.1.5 లక్షల వరకు పెట్టుబడులకు సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది.

గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు: పెట్టుబడిదారులు ఎన్ఎస్‌సీలో చేసే ఇన్వెస్ట్‌మెంట్‌కు గరిష్ట పరిమితి లేదు. ఎంతైనా పెట్టుబడి పెట్టుకోవచ్చు.

చక్రవడ్డీ: వడ్డీని ఏటా తిరిగి పెట్టుబడిగా పెడతారు. ఇది మెచ్యూరిటీ సమయంలో అధిక రాబడిని అందిస్తుంది.

కనీస పెట్టుబడి: కనీస పెట్టుబడి మొత్తం రూ.1,000.

ఐదేళ్ల తరువాత ఎంత వస్తుంది?

ఐదేళ్ల కాలపరిమితికి ఎన్ఎస్‌సీ పథకంలో పెట్టుబడి చేస్తే రూ.80,000 ఇన్వెస్ట్‌మెంట్‌కు మెచ్యూరిటీ మొత్తం కింది విధంగా ఉంటుంది.(రూ.ల్లో)

| ఏడాది | అసలు | వడ్డీ | మొత్తం |
|---|---|---|---|
| 1 | 80,000 | 6,160 | 86,160 |
| 2 | 86,160 | 6,633 | 92,793 |
| 3 | 92,793 | 7,145 | 99,938 |
| 4 | 99,938 | 7,695 | 1,07,633 |
| 5 | 1,07,633 | 8,286 | 1,15,919 |

పేరు మార్చుకుంటే రూ.8,600 కోట్లు ఆఫర్!

ఎక్స్(గతంలో ట్విటర్) సీఈఓ ఎలాన్ మస్క్ వికీపీడియా పేరు మార్చుకుంటే ఏకంగా ఒక బిలియన్ అమెరికన్ డాలర్లు(రూ.8,600 కోట్లు) ఇస్తానని ఆఫర్ చేశారు. గతంలో ఈమేరకు వికీపీడియా పేరు మార్పునకు సంబంధించి ఒక బిలియన్ డాలర్లు చెల్లిస్తానని చెప్పారు. తాజాగా ఓ నెటిజన్ మస్క్‌ను 'ఈ ఆఫర? ఇంకా ఉందా' అని ప్రశ్నించారు. దాంతో మస్క్ తన ట్విటర్‌లో స్పందిస్తూ 'ఆఫర్ ఉంది. రండి.. పేరు మార్చండి' అంటూ అదే విషయాన్ని మళ్లీ ధ్రువీకరించారు.

**వివాదం నేపథ్యం**

వికీపీడియాతో కొనసాగుతున్న వైరంలో భాగంగా మస్క్ ఈ ఆఫర్ ప్రకటించారు. వికీపీడియా ఆర్థిక పద్ధతులు, రాజకీయ పక్షపాతం కారణంగా మస్క్ ఈ విమర్శలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో వికీపీడియాను 'వేక్పీడియా' అని సంబోధించిన ఆయన, తన అనుచరులు ఈ వేదికకు విరాళాలు ఇవ్వడం మానేయాలని కోరారు. వికీమీడియా ఫౌండేషన్ తన నిధులను ముఖ్యంగా డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్ క్లూజన్ (డీఈఐ) కార్యక్రమాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో మస్క్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలిసింది. మస్క్ వికీపీడియాపై గతంలో చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నారా అని నెటిజన్లు వేసిన ప్రశ్నలకు మస్క్ సూటిగా స్పందించారు. వికీపీడియా పేరు మార్పునకు సంబంధించి 'ఈ ఆఫర్ ఇప్పటికీ ఉందా?' అని మస్క్‌ను ట్విటర్‌లో కోట్ చేస్తూ జాన్స్ మీమ్స్ అనే యూజర్ చేసిన ట్వీట్‌కు సమాధానంగా మస్క్ స్పందించారు. 'ఆఫర్ ఇంకా ఉంది. రండి, పేరు మార్చండి..' అని తెలిపారు. వికీపీడియాకు 'డికిపీడియా'గా పేరు మార్పును ప్రతిపాదించారు.

**నెటిజన్ల స్పందన**

మస్క్ ఆఫర్‌కు సామాజిక మాధ్యమాల్లో మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది వికీపీడియా నిధుల నిర్వహణపై మస్క్‌కు ఏం సంబంధం? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంకొందరు లాభాపేక్ష లేని సంస్థలు తమ వద్ద ఉన్న వనరులను ఎలా నిర్వహిస్తున్నాయనే దానిపై అందరి దృష్టిని ఆకర్షిస్తున్నట్లు చెబుతున్నారు. మస్క్ విమర్శలు కొనసాగుతున్నప్పటికీ వికీపీడియా నమ్మదగిన, పారదర్శక ప్లాట్‌ఫామ్ అని పేర్కొంటూ సంస్థ వ్యవస్థాపకుడు జిమ్మీ వేల్స్ తెలిపారు. అయితే మస్క్ ప్రతిపాదనపై మాత్రం ఏవిధంగానూ స్పందించలేదు.

## భారత్‌లో ప్రవేశించేందుకు సిద్ధమవుతున్న టెస్లా



ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పునరుత్పాదక ఇంధన రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న టెస్లా ఇంక్ భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌ల మధ్య సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో కొన్ని వాణిజ్య అంశాలపై చర్చించారు. అందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. దాంతో త్వరలో దీనిపై నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు సమాచారం. ఈ అనుమానాలకు ఊతమిచ్చేలా ముంబై, ఢిల్లీలో కస్టమర్ ఫేసింగ్, బ్యాకెండ్ పొజిషన్లలో పని చేసేందుకు 13 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు టెస్లా ప్రకటించింది. దాంతో టెస్లా భారత్‌లో ప్రవేశించేందుకు అడ్డంకులు తొలిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వ్యూహాత్మక ఎత్తుగడ..**

టెస్లా భారతదేశంలో నియామకాలు చేపట్టాలని తీసుకున్న నిర్ణయం దేశంలో తన ఉనికిని స్థాపించే దిశగా ఒక కీలక అడుగుగా భావిస్తున్నారు. సర్వీస్ టెక్నీషియన్, టెస్లా అడ్వైజర్, ఇన్‌సైడ్ సేల్స్ అడ్వైజర్, స్టోర్ మేనేజర్, బిజినెస్ ఆపరేషన్స్ అనలిస్ట్ వంటి పోస్టులను ఈ మేరకు భర్తీ చేయనున్నారు. హైఎండ్ కార్లపై దిగుమతి సుంకాన్ని భారతదేశం ఇటీవల 110% నుంచి 70%కు తగ్గించిన తరువాత ఇలా నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. టెస్లా వంటి లగ్జరీ కార్ల తయారీదారులు మార్కెట్లోకి ప్రవేశించడం ఆర్థికంగా మరింత లాభదాయకంగా మారనుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

**భారత మార్కెట్లో అవకాశాలు**

చైనా వంటి దేశాలతో పోలిస్తే భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ ఇంకా తక్కువగానే ఉంది. 2024లో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 1,00,000 యూనిట్లకు దగ్గరగా ఉన్నందున భారత ప్రభుత్వం ఈ రంగంలో మరింత వృద్ధి తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. అందుకోసం ఎలక్ట్రిక్ వాహన తయారీదారులకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఈ వ్యవహారం టెస్లాకు గణనీయమైన అవకాశాన్ని అందించనుంది. 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించడానికి దేశం కట్టుబడి ఉంది. అందుకోసం సుస్థిర ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడంలో భాగంగా టెస్లా వంటి కంపెనీలకు కేంద్రం ఆమోదముద్ర వేసే అవకాశాలు కనిపిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

**స్టార్ లింక్‌కు గ్రీన్ సిగ్నల్..?**

ఇటీవల మస్క్-మోదీల మధ్య జరిగిన సమావేశం అనంతరం మస్క్‌కు చెందిన శాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ సర్వీస్ స్టార్ లింక్ భారత మార్కెట్లోకి ప్రవేశించడంపై కూడా చర్చ జరుగుతుంది. ట్రాయ్ ఆంక్షల కారణంగా స్టార్ లింక్ భారత్‌లోకి ప్రవేశించడం ఆలస్యం అవుతుంది. అయితే మోదీ, మస్క్ ఇద్దరూ ఈ సమస్యలను పరిష్కరించడానికి ఆసక్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్టార్ లింక్ లైసెన్సింగ్ సవాళ్ల పరిష్కారానికి భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇది రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారాన్ని పెంపొందించడానికి మార్గం సుగమం చేస్తుందని కొందరు అధికారులు తెలియజేస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332